నవశక్తి

Vol. 1, no. 9

(Feb. 9, 1938)

రాజమండ్రి, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 9

(Feb. 9, 1938)

Rājamaṇḍri, 1938

Record no. 682

NAVASAKTI అణా Telugu Weekly

నవశక్తి

కార్మికకర్షకులారా! ఏకముగండు !!

పాలు చందా 3-0 0 ప్రచురణ: ప్రతిబుధవారం సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం ౧ { రాజమండ్రి 9—2—38 } సంచిక ౯.

మా-సీ-యంగ్ దంపతులు

★★  ★★

మా-సీ-యంగ్ వయస్సు 45 సంవత్సరాలు. పదేళ్ల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడుపుతున్నాడు. ఇతన్ని పట్టుకొంటే 250,000 డాలర్ల బహుమతి ఇస్తామని ఒకసారి చైనా జాతీయ ప్రభుత్వం ప్రకటించింది. జంగ్-కై-షేక్ వలన ఎన్నో కష్టాలు పొందిన కమ్యూనిస్టు నాయకుడు ఈనాడు జాతీయ ప్రభుత్వంతో కలసి జపానుకు వ్యతిరేకంగా సంయుక్త ప్రతిఘటన సాగించుతున్నాడు.

★ కార్మిక లోకం ★

★ ధవళేశ్వరం ★ గుంటూరు ★ ఖాజీపాలెం ★ తెనాలి ★ దావులూరు ★ భీమవరం

ధవళేశ్వరం కార్మికుల సమావేశము

30వ తేదీ సాయంకాలం 5 గంటలకు కర్మాగారం పనివారి సాధారణ సమావేశము కార్మికులలో నొకరగు కామ్రేడ్, టి. శ్రీనివాసరావుగారి అధ్యక్షత క్రింద సమావేశమయ్యెను. యూనియన్ కార్యదర్శి ఆ మాసములో యూనియన్ జరిగించిన కార్యక్రమము చెప్పెను. కామ్రేడ్ బి. వీరరాజుగారు, సత్యనారాయణాచార్యగారు ప్రస్తుతం కార్మికులయొక్క కష్టములు గురించి మాట్లాడిరి.

తెనాలి ఫ్యాక్టరీ పనివారల బహిరంగ సభ

తెనాలి శాంతి రైసుమిల్లులో కొద్దిరోజులక్రిందట యింజిన్ చక్రమును తిప్పుచుండగా సంభవించిన ప్రమాదమువల్ల గాయములు తగిలి డాక్టరు చంద్రమౌళి సత్యనారాయణగారివద్ద చికిత్స పొందుతూ మిల్లు యజమానుల నిర్దాక్షిణ్యాలకు, నిర్లక్ష్యానికి, లోభిత్వానికి గురియై రోజు రోజుకు యెక్కువగుచున్న అనారోగ్య స్థితితోటి కృశించి దిక్కు మొక్కు లేకుండా క్రుంగిపోతున్న తోట లక్ష్మయ్య అనే పనివానియొక్క స్థితిగతులను పనివారల కందరకు యెరుకపర్చుటకై పనివారలు నివశించు ప్రదేశంలో 30 వ తేదీన బహిరంగసభ ఒకటి ఆరవేటి రామయ్య గారి అధ్యక్షతకింద యేర్పాటు చేయబడెను. అన్ని ఫ్యాక్టరీలలోని ఆడకూలీలు, యితర కూలీలు అధికసంఖ్యాకులుగా హాజరైరి.

మొట్టమొదటి ఆరవేటి రామయ్యగారు కూలిపాటలను పాడినతరువాత పోతేపెద్ది నరసింహమూర్తి గారు ఉపన్యసిస్తూ, తోట లక్ష్మయ్య ఆరోగ్యవిషయంలో యజమానులు తగినంత లక్ష్యం తీసుకోటంలేదని, అతనికివ్వవలసిన ఆహారవిషయంలో కూడా పూర్తిగా అశ్రద్ధ వహిస్తున్నారని, యక్సురేపరీక్షా ఫలితంగా గుండెయొక్క కుడి యెడమ వైపుల యెముకలు అయిదును, ముడ్డిపూసలలో ఒక ముఖ్యమైన యెముకయును విరిగిపోయినవని తెలిసినదని చెప్పెను మామూలుగా యజమానులనుంచి పనివారలకు జరిగే అన్యాయాలను గురించి విపులంగా చెప్పిరి ఫ్యాక్టరీ చట్టములో పనివారలకు యేర్పరచబడిన కొన్ని వసతులను గురించి కూడ విశదీకరించిరి.

పి. కృష్ణమూర్తిగారు పనివారల సంఘావశ్యకతను, హక్కుల సంపాదనకు తీవ్ర ఆందోళన అవసరాన్ని గురించి మాట్లాడిరి.

యం. యం. ఆచార్య.
కార్యదర్శి
కాంగ్రెస్ సోషలిష్టు పార్టీ

గుంటూరు

31-1-38 సోమవారం సాయంత్రం 5-30 గంటలకు గుంటూరు సిటీ మ్యునిసిపల్ స్కావెంజర్సు 200 మంది, శ్రీయుత ప్రభల కృష్ణమూర్తి, బి. యస్. సి. బి. యల్. అధ్యక్షత క్రింద సభ జరిపిరి.

పి. రామసుబ్బారావు, జి. మల్లయ్య, బి. రామస్వామి, స్కావెంజర్సు యొక్క సంఘావశ్యకతను గురించి మాట్లాడిరి.

ఈ క్రిందివారిని కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

(1) అధ్యక్షుడు=ప్రభల కృష్ణమూర్తి బి. యస్. సి. బి. యల్.
(2) ఉపాధ్యక్షుడు=బండి బాపనయ్య.
(3) కార్యదర్శి=చెవ్వా కనకయ్య.
(4) సహాయ కార్యదర్శి=బజంత్రి నాగయ్య.
(5) కోశాధికారి=బి. యల్. నరశింహం

కార్య నిర్వాహక వర్గ సభ్యులు

(1) అడ్డేపల్లి వెంకయ్య
(2) ఆదిపూడి లక్ష్మయ్య
(3) నాగమువుల చెంచయ్య
(4) ఈసెం చలమయ్య
(5) ఆదిపూడి నరశింహం
(6) ఆదిపూడి మాణిక్యం
(7) వేరికెట్టి గురవయ్య
(8) అజ్జి కోటయ్య
(9) బజంత్రి రంగయ్య
(10) నీలాపు పెదనాగయ్య

దావులూరు

ఆ 1938 సం॥ 28 జనవరి తారీఖున తెనాలితాలూకా దావులూరు గ్రామములో కాబోతు రామస్వామిగారి అధ్యక్షత క్రింద కూలిసంఘమువారు సమావేశమై, కామ్రేడ్ చింతల సూర్యనారాయణ కూలిరైతుసంఘ ఆవశ్యకతలను గురించి మాట్లాడుచు వీరులపాడు గ్రామములోని ధనికరైతులు చేయు దురంతములను గురించి విపులముగా మాట్లాడిరి.

యీ దిగువ తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించబడినది.

(1) వీరులపాడు వ్యవసాయ కూలి సంఘాధ్యక్షుడును ఆంధ్రరాష్ట్ర సోషలిష్టు పార్టీ సంయుక్త కార్యదర్శియగు కామ్రేడ్ జొన్నగడ్డ రామలింగయ్యను, వారి అనుచరులను వీరులపాడు గ్రామములోని ధనిక రైతులు కొట్టినందుకు వారి చర్యను యీ సభవారు తీవ్రముగా ఖండించుచూ అక్రమము చేసినందుకు వారిపై తగు చర్య తీసుకొనవలయునని కాంగ్రెసు ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

వ్యవసాయ కూలీల సమావేశం

బాపట్ల తాలూకా ఖాజీపాలెంలో 23 వ తేదీన సాయంత్రం గం॥ 4 లకు వ్యవసాయ కూలీల సభ శ్రీయుత తాతరెడ్డిగారి యధ్యక్షతను జరిగెను. చుట్టుపక్కల నది గ్రామములనుంచి కూలీలు విచ్చేసిరి. కొండ్యాల లోకనాథంగారు కూలిపాట పాడి వ్యవసాయ కూలీల కష్టాలను గురించియు కార్మిక కర్షక కోద్యమాలను గురించియు వ్యవసాయ కూలీల సంఘాల యావశ్యకతను గురించియు వుపన్యసించిరి. తరువాత మంతెన సూరపరాజు గారు భూస్వాములు వ్యవసాయ కూలీలను పెట్టు కష్టాలను గురించియు వారి దురవస్థలను గురించియు జాలిగొలుపునట్లు వుపన్యసించిరి. తరువాత నీలా మోసాబు యం. సోమసుందరం వారి అంజిరెడ్డి, వేముల జాన్ మొదలైనవారు వుపన్యసించిన పిమ్మట ఈ దిగువ తీర్మానాలు అమోదించబడెను.

(1) రోజుకు గం॥ 8 లు మాత్రమే పని చేయవలయును.

(2) పురుషునకు 4 మానికలును, స్త్రీకి 3 మానికలును ఇచ్చిననే పనికి పోవలయును.

నాటులకు కల్పుకు, కోతలకు పైకూలికి పోవలయును.

(3) వుడ్పులకు 5 మానికలకు పోవలయును.

(4) వ్యవసాయపు కూలీ సంఘాలు ప్రతి గ్రామములోను యేర్పాటు చేయవలయును.

(5) నాము పద్ధతి రద్దు కావలయును. ఖరా మానికతోనే కొలువవలయును.

(6) ఋణ పరిష్కారపు బిల్లును వ్యవసాయ కూలీలకు వర్తింపచేయనందుకు ప్రభుత్వమువారి చర్యకు అసమ్మతిని తెలియజేయుచూ వెంటనే ఋణ పరిష్కార చట్టము వ్యవసాయ కూలీలకు కూడా నేర్పరుచవలయునని ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

నిజాంపట్నం గల్లూరు, గనపవరం, పాగలి గ్రామములకు మధ్య నల్ల మడ ప్రాంతమున సాగుబడికి వీలగు భూమి షుమారు రెండు వేల యకరములు కలదు గాన సదరు భూమిని బీదలకు ఇప్పించవలయునని ప్రభుత్వము వారిని ఈ సభవారు కోరుచున్నారు. తరువాత సభ ముగిసెను.

29-1-1938 ఖాజీపాలెం (స్వకీయ విలేఖరి.)

భీమవరం తాలూకా కూలీలకు. హెచ్చరిక.

కూలీ సోదరులారా లెండు !

సోదరా ! మేల్కొనుము. మన కూలీలలో సంఘాలు లేకపోవుటచే అనేక చిక్కులకు లోనైయున్నాము. అధికారులు తమ ఇష్టమువచ్చునట్లు కూలీలను ఉపయోగించుకొనుట, గర్భిణీస్త్రీలని కనికరము కూడ లేకుండ పనిచేయించుట యజమానులు కఠిన హృదయులగుటయు చాల విచారకరము. మనలను క్రిందనెట్టేస్తున్నారు. లేవండి. సంఘాలుగాఏర్పడాలి. ప్రతి విషయంలోను మన తాలూకా వెనుకంజ వేస్తున్నాము. ఫిబ్రవరిలో ఒకకమిటీ అనగా కూలీసంఘాలు స్థాపించే నిమిత్తమై బయలుదేరుతున్నాము. ప్రతి కూలి యీ సంఘములో చేరాలి. కూలీ సంఘ మున్ననాడే స్వతంత్ర పోరాటానికి ముందడుగు బడుతుంది. లేవండి సంఘాలుగా ఏర్పడండి. స్వతంత్ర భారత్ కిజై !

ఇట్లు
భూపతిరాజు వెంకటరామరాజు.
అధ్యక్షుడు, కూలి సంఘం.

ఇంకా ఎంతమంది చావడం?

రాజకీయఖైదీల సమస్య

హరీంద్రనాథమున్షీ జీవితం

జనవరి 30వ తేదీన హరీంద్రనాథమున్షీ ఢక్కా జైలులో నిరశనవ్రతమూని చనిపోయాడు. హరీంద్రనాథ, శేజేంద్రనాథమున్షీగారి కుమారుడు, శేజేంద్రనాథ మున్షీ, కలీన్‌పరా జమీందారు. హరీంద్రనాథ 1931లో స్కూల్సుఫైనల్ ప్యాసయాడు, 1933లో ఇంటియన్ సైన్సు ఎగ్జామినేషన్ ప్యాసయినాడు. తితఘార్ ఆరమ్సుఫైంచ్ కేసులో శిక్షింపబడినాడు. తండ్రి చనిపోయాడు, ఒకే సోదరుడు రవీంద్రనాథమున్షీ, హరీంద్ర చనిపోయేనాటికి 25 సంవత్సరాలే.

యావద్భారత దేశసమస్యగా మార్చాలి

డాంగే ప్రభృతుల ప్రకటన

గతసంవత్సరం ఆగస్టులో అండమానుఖైదీల నిరశనవ్రతం, రాజకీయఖైదీల విడుదల ఆందోళనకు ఉత్సాహమిచ్చింది. దేశమంతటా ఊరేగింపులు, కలకత్తా ఢిల్లీలలో సంఘర్షణలు, అరస్టులుకూడ జరిగినాయి. సామ్రాజ్యవాదం ప్రజాభిప్రాయానికి లొంగక తప్పిందికాదు. బెంగాలులో 1100 మంది డెటిన్యూలు విడుదల కాబడ్డారు. కాంగ్రెసుమంత్రులు, అండమాను ఖైదీలను దేశానికి తీసుకవచ్చారు.

కాంగ్రెసుమంత్రులు పూర్వపు స్వాతంత్ర్య యోధుల్ని ఎందరినో విడిచి పెట్టారు. డెటిన్యూల విడుదల గావించారు. కాని ఇంకా ఖైదీల విడుదలకోసం చేసేపోరాటంలో మనం విజయం పొందలేదు. యు. పి., పంజాబ్, బెంగాల్ మొదలగు రాష్ట్రాలలోని వివిధజైళ్ళలో నిరశన వ్రతం మనల్ని మళ్ళా నిద్రనుండి మేల్కొల్పుచున్నది. 'కొంచెం వేచియుండండి' అనేవారికి జ్ఞాపకం చేస్తున్నది.

పంజాబు జైళ్ళలో అండమానుల నుంచి తీసుకొని రాబడిన-పూర్వంనుంచి వృధమనస్కులై విప్లవపోరాటం సాగించిన కామ్రేడ్ గురుముఖ్ సింగులాంటి వారుఉన్న-13 గురు ఖైదీలు నిరశన వ్రతం చేస్తున్నారు. అపుడే పదిహేను దినాలయింది. బెంగాల్‌లో ఇంకా వందలకొలది జైళ్ళలోను, డెటిన్యూ క్యాంప్ లలోను కుళ్ళుతున్నారు. విడుదలయినా వాళ్ళకు బెంగాల్‌పోలీసుల ఒత్తిడి తగ్గలేదు. చాలమంది అండమానుఖైదీలు బెంగాలు జైళ్ళలో నిరశనవ్రతం చేస్తున్నారు. బెంగాల్, పంజాబ్‌లోని తమ 'కామ్రేడ్స్'ను అనుసరించుతామని యు. పి. రాష్ట్రంలో 13 గురు రాజకీయ ఖైదీలు నిరశనవ్రత మూనార్సు.

ప్రభుత్వానికి మెమరాండం ఇస్తూ పంజాబు నిరశనవ్రతమూని ఖైదీలు మనకొక సంగతి జ్ఞాపకం చేశారు. కాంగ్రెసు మంత్రివర్గంలేని పంజాబు, బెంగాల్, అస్సాములలోగాక కాంగ్రెసు మంత్రివర్గాలున్న బీహారులో 7 గురు, మద్రాసులో 6 గురు, బొంబాయిలో అయిదుగురు ఉన్నారని తెలియజేశారు. "స్వాతంత్ర్యమో, మరణమో" అనే నినాదం ఉచ్చరిస్తూ ఈభయంకర యుద్ధంలోకి దిగారు మన కామ్రేడ్సు. "స్వాతంత్ర్య నినాదం సాగించండి. దానికిది సమయంకాదా? ఆహూతిలేకుండా ఏమియు లభింపదు. స్వాతంత్ర్య విలువకు మాకానుక మేము అర్పించుటకు సిద్ధంగా ఉన్నామని దేశీయులకు మనవిచేయుచున్నాము" అని వారు నుడివారు.

మనవిధి తేటతెల్లంగా లేదా? వారిని విడుదల చేయకపోతే, కలిగేఫలితం? వారిని ఆవరించియున్న మృత్యువు. నెమ్మది నెమ్మదిగా బాధించడం నుండి, సామ్రాజ్యవాద నిరంకుశత్వము నుండి ఈ అంతిమ దశాన్ని రక్షించాలి. గత ఆగస్టులో అండమాను ఖైదీల నిరశనవ్రతంవల్ల మహాద్భుతంగా ప్రారంభమయిన పనిని పూర్తిచేయడానికి, గట్టి సంయుక్త కార్యాచరణ- ప్రయత్నం కావాలి. రాజనైతిక సంధులు, ఎత్తులు, ప్రజాసామాన్యం యొక్క ఒత్తిడి, అభిమానం ఉంచేతప్ప-ఈఖయిదీల పోరాటంలో ఫలించవు. ఇపుడు కావలసినది దేశమంతటా ఆందోళన. ప్రజాసామాన్య ప్రదర్శనాలు.

సివిల్ లిబర్టీస్ యూనియన్, వివిధ రాష్ట్రాలలో ఉన్న 'రాజకీయఖయిదీల సహాయ సంఘాలు, నేషనల్ కాంగ్రెస్‌తో కలిసి ఒక 'ఆలిండియా ఆందోళన' సాగించాలని మేము సూచిస్తాము. పంజాబు రాజకీయఖయిదీల రిలీఫ్ సంఘంతో సంబంధ మున్నట్టియు, దేశస్వాతంత్ర్యంకోసం ఏండ్లకొలది జైళ్ళబాధ ననుభవించి నట్టియు, స్వాతంత్ర్య పోరాటంలోనే తలనెరసిన-బాబా సోహన్ సింగ్ గారిని ఇతరులను యావద్భారత దేశం తిరిగి ఆందోళన చేయాలని సలహా నొసగుచున్నాం. ఇలాంటి యోధులు కనబడటంతోటే, మిగిలిన ఖయిదీల విడుదల చేయమని ఆందోళన ప్రారంభించడంతోటే. ఈఉద్యమం బాగా బలపడుతుంది. ప్రతిపట్టణం, పల్లె, తిరిగి ప్రజాసామాన్యాన్ని సంఘటనపరచి, ప్రదర్శనోత్సవాలు గావించి, ఒక్క స్వాతంత్ర్య యోధుడైనా జైళ్ళ గోడలలో మ్రగ్గకుండా ఆందోళన చేయాలి.

ఈ 'ఆలిండియాటూరు' నుగురించి వివిధ సంఘాలుకలిసి త్వరలోనే నిశ్చయించాలి. ఈయాత్ర, దేశమంతటా సభలు, ప్రదర్శనాలు వీలుగాఉంటే హరిపుర కాంగ్రెస్‌కు ముందే జరపాలి. హరిపురకాంగ్రెసు ముందు "మిగిలిన ఖయిదీల విడుదలచేయండి" అనే నినాదంతో ప్రత్యేకంగా సంఘటన చేయబడిన ఒక సమావేశాన్ని కావించాలి.

యన్. ఎ. డాంగే

యన్. యస్. మిరాజకర్

అజయకుమార్ ఘోష్

31—1—38

మున్షీ స్మారక దినం

12 వ తేదీ

మృత్యు ముఖాన్నుంచి నిరసన దీక్ష సాగిస్తూన్న రాజకీయ ఖైదీలందరిని రక్షించాలంటే, దేశములోని రాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయించడానికి దేశమంతటా తీవ్రమైన ఆందోళన సాగించవలసి వుంటుంది. బెంగాలులో ఢక్కా జైలులో హరీంద్రనాథ్ మున్షీ తన అసువులను స్వేచ్ఛకై బలి యిచ్చాడు. పంజాబు, సంయుక్త రాష్ట్రాలు, బీహార్, బెంగాల్‌లో ఇంకను మరణమో, స్వేచ్ఛయో ఈ రెడింటిలో ఒక దానిని పొందడానికి కృతనిశ్చయులై నిరసన దీక్ష సాగిస్తున్నారు. వీరిని రక్షించాలంటే కాంగ్రెసు మంత్రులు తమ రాష్ట్రాలలో నుండే రాజకీయ ఖైదీల నందరిని వెంటనే విడుదల చేయాలి. మద్రాసు రాష్ట్రంలో, ఊటీ బ్యాంకు కేసు, మద్రాసు బాంబు కేసు ఖైదీలనింకను రాజాజీ విడుదల చేయలేదు. వారిలో యిరువురు ఒక నెల రోజులనుండి లాహోరు జైలులో నిరశన వ్రతం అవలంబించి యున్నారని ప్రజలందరు గుర్తించి ఈ నెల 12 వ తేదీని అఖిలభారత విద్యార్థి సంఘంవారి సూచన ప్రకారం, ప్రతిచోట బ్రహ్మాండమైన సభలు గావించి రాజకీయ ఖైదీలను విడుదల చేయమంటూ తీర్మానాలు చేసి రాజగోపాలాచారిగారికి పంపెదరని కోరుచున్నాను.

పుచ్చలపల్లి సుందరయ్య

నిరశన వ్రతమూని చనిపోయిన స్వాతంత్ర్య యోధులు.

1. జతీంద్రనాధదాసు—లాహోరు కుట్రకేసు. 63 రోజులు నిరశనవ్రతం జేసి 1929 సెప్టెంబరు 13వ తేదీన మరణించాడు. 2. పుంగి విజయ్—రాజద్రోహ నేరం. 163 దినాలు నిరశనవ్రతం చేసి రంగూన్ జైలు హాస్పిటల్‌లో 1929 సెప్టెంబరు 19వ తేదీన మరణించాడు. 3. మహావీరసింగు—లాహోరు కుట్రకేసులో యావజ్జీవ శిక్ష విధింపబడ్డాడు. 1933 మే 17 వ తేదీన మరణించాడు. 4. రామకృష్ణనామదాస్—11 రోజులు నిరశనవ్రతం చేసి అండమాన్ సెల్యూలర్ జైలులో 1933 మే26వ తేదీన మరణించాడు. 5. మొహిత్ మోహన్ మైత్రా—12 రోజుల నిరశనవ్రతంతో 1933 మే 16 వ తేదీన అండమాన్ సెల్యూలర్‌లో మరణించాడు.

నిరశన వ్రతమూని అస్తమించిన స్వాతంత్ర్య యోధులలో ఆరవవాడు హరీంద్రనాధమున్షీ.

హరీంద్రనాధమున్షీ మరణాన్ని గూర్చి డెత్ సర్టిఫికెట్‌లో ఇలా వ్రాసి ఉంది. "హరీంద్రనాధ వయస్సు 25 సంవత్సరాలు. జైలు హాస్పిటల్‌కు జనవరి 28 వ తేదీన చేర్చుకోబడినాడు. జనవరి 30 వ తేదీన నిరశనవ్రతం వల్ల, అలసట వల్ల, గుండె ఆగిపోయి మరణించాడు.

వైరాగ్య కాంక్ష

కంభంపాటి సత్యనారాయణ ఎం. ఏ.

కథ

"రామన్నా! ఏదోవిధంగా పోషించాలిగదా యీ మాయజీవుణ్ణి" అన్నాడు సుబ్బావధాన్లు రెండు పొట్ల కాయలు కోస్తూ.

రామన్న అమాయకుడైన ఒక పేదరైతు. మెట్ట భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తాడు. పొద్దస్తమానం పొలంమీద పనిచేసినప్పటికీ, వచ్చే ఆదాయం వ్యవసాయపు ఖర్చులకూ, శిస్తుకూ, ఋణములమీద చెల్లించవలసిన వడ్డీకైనా సరిపోక, తానూ తనకుటుంబమూ సంవత్సరపు పొడుగునా చాలా యిబ్బంది పడుతుండేవారు. పాదులుపెట్టి వాటి కూరకాయలు ప్రతివారం సంతకువెళ్ళి ,అమ్మి పొట్టగడుపుకొనేవాడు.

వేదాంతులన్నా, వేదాంత సంభాషణలన్నా రామన్న కెంతో ప్రీతి. ఆగ్రామములోఉండే సుబ్బావధాన్లు అంటే అతనికి విపరీతమైన భక్తి. సుబ్బావధాన్లు ఒకపెద్ద భూకామందు. చాలా వూళ్ళలో అతనికి భూములున్నాయి. వాటిని కౌళ్ళకిచ్చి, వాటివల్లవచ్చే ఆదాయంతో సుఖజీవనం గడుపుతాడు. ఒక్క కానీ కూడా పరులకివ్వ యెరుగడు. భారత భాగవతాలు పురాణం చెప్పడంలో అంతటి సమర్థుడు ఆచుట్టు పక్కలలో లేడని ప్రతీతి.

సుబ్బావధాన్ల ప్రియశిష్యులలో తానొకడనని రామన్న గర్వంతో చెప్పుకుంటూ ఉంటాడు. రామన్న ఎన్ని కష్టాలలో ఉన్నా, సుబ్బావధాన్లకు తన చేతనైన సహాయంచేస్తూ అతడు చేసే వేదాంత ప్రసంగాలవల్ల పరమానంద భరితుడౌతూ ఉంటాడు.

ఒకనాడు సాయంకాలం సుబ్బావధాన్లు రామన్న పనిచేసే పొలంలో ఆగి, పొట్లపాదు దగ్గరకెళ్ళి రెండు పొట్లకాయలుకోస్తూ, "ఏదోవిధంగా పోషించాలిగదా యీమాయ జీవుణ్ణి: రామన్నా" అన్నాడు.

రామన్న: "అయ్యో, కోసుకోండిబాబూ యింత మాత్రానికేనా: అయితే—అవుదోస్లుగారూ: సంసారంలోనుంచి జీవుడు తప్పించుకునేటందుకు మార్గంఏదండి"

సుబ్బావధాన్లు: చాలా పెద్ద ప్రశ్నే అడిగావు రామన్నా! అయినా, చెపుతా విను: శ్రీకృష్ణభగవానులు మూడు మార్గములు చెప్పి యున్నాడు: జ్ఞానమార్గం, భక్తిమార్గం, కర్మమార్గం, మనం అంతా కర్మమార్గం ద్వారా మోక్షాన్ని పొందటానికి ప్రయత్నిస్తున్నాం! అనగా, భౌతిక ప్రపంచంలో జీవిస్తూ, ఫలాపేక్ష లేకుండా కర్మలు చేస్తూ ఉండడం అన్నమాట. సామంతులు—సామాన్యులు, ధనికులు—పేదలు, స్త్రీలు—పురుషులు యావన్మందీ యీ మార్గాన్ని మోక్షసాధన చెయ్యొచ్చు: ఈ విషయములను గురించి తెలుసుకోవాలంటే నీవంటివానికి చాలా కాలం పడుతుంది. ఈవేళకి యీ ప్రధాన సూత్రం తెలుసుకుంటే చాలు. చాలా ఆలస్యం అయింది. నే నిక నడుస్తాను. "

అంటూ సుబ్బావధాన్లు పొట్లకాయలు చేత్తో తీసుకొని తన యింటివైపు నడచి వెళ్ళాడు.

వర్షాకాలం, శీతాకాలం రామన్న కంత కష్టమనిపించదు గాని, వేసవికాలంలో మాత్రం చాలా చిక్కులకు లోను గావలసి వస్తుంది. పాదులు కుళ్ళిపోతాయి, ఇతర కాలాలలో రోజుకు రెండు మూడణాల డబ్బులు సంపాదించుకొనేవాడు గాని, వేసవికాలంలో కూరగాయలు గిరాకీ ఉన్నా పండటం తక్కువగుటచేత, ఆ మూడు నాలుగు నెలలూ గంజినీళ్ళతోనే కుటుంబ పోషణ చేసుకుంటాడు.

ఈ కష్టకాలంలో రామన్నని పలకరించడానికి సుబ్బావధాన్లు రాడు. అసలు అతని పొలం ప్రక్కనుంచే పోడు!

"పాపం, రామన్న యీ మధ్య మన యింటికి రావడమే లేదండీ!" అని సుబ్బావధాన్లు భార్య అంటే, అతనికి డబ్బు లేని రోజు లివి. దుఃఖ సమయంలో అతన్ని మనం పలకరించకూడదు. పలకరిస్తే దుఃఖం మరింత ఎక్కువౌతుంది గదా: కనుక, రెండు మూడు నెలలూ మన పనులు మనమే చేసుకుందాం! బీదవాళ్ళ యెడల యీ మాత్రం సానుభూతి చూపించాలి గదా మరి!" అని సమాధానం చెపుతాడు.

తొలకరులు ప్రారంభమైన ఒకనాడు రామన్న గింజలు చల్లుకుంటూ సుబ్బావధాన్లు ఆవైపు రావడం చూశాడు. చూచీ చూడ్డంతోనే విత్తుల బుట్ట కింద పెట్టి, " దణ్ణాలు బాబూ అవుదోస్లు గారూ! " అంటూ చేతులు జోడించి నమస్కరించాడు. సుబ్బావధాన్లు "ఏమోయి రామన్నా, పిల్లా జెల్లా అంతా క్షేమమా? వేసవికాలం అంతా కష్టాలలో ఉన్నట్టుంది నీవు! అంత నీరసంగా కనిపిస్తున్నావేం? ఆరోగ్యమేనా:" అని ఆప్యాయంగా అడిగాడు.

రామన్న: "తమ దయ వల్ల ఆరోగ్యమే లేండి బాబయ్యా!"

సుబ్బావధాన్లు: "నా దయ, నీ దయ వల్ల ప్రయోజనం ఏమిటి రామన్నా! ఆ పరమాత్ముని దయ ఉండాలి గాని!"

రామన్న: "సిత్తమండి! మావొంటి బీదోళ్ళని తమరు మరచిపోయారని తలుసుకున్నా గాని, పొరపాటు పడ్డానండి! ఈ యెండల్లో కొన్ని చిక్కులే వొచ్చాయిగానండి, యిప్పుడు మళ్ళా మంచి రోజులొచ్చాయిలెండి. ఆ నారాయణమూర్తి దయ ఉండాలి:"

సుబ్బావధాన్లు: "రామన్నా, వేసవికాలంలో ఎప్పుడూ నిన్నుగురించే మాట్లాడుకుంటూ ఉండేవాళ్ళం. నిజమైన భక్తులకు బీద, సాద భేదములుండవు. పరమాత్మదృష్టిలో అందరూ సమానులే: అట్టి సమత్వభావము లేకుండాచేయు ఆరాధనము బూడిదలో పోసిన పన్నీరువంటిది"

సుబ్బావధాన్లు కొంచెంఆగి, "రామన్నా, యీగోష్ఠికి అంతు ఉండదు. చెప్పుకొంటూన్నకొద్దీ కొత్త కొత్త విషయాలు తోస్తూనేఉంటాయి: నీవు చేసుకునే పనిమాత్రం పాడవుతోంది! అయితే, రామన్నా, యీ నారింజ చెట్టు బాగానే కాచినట్టుందే యీఏడు! ధరలుకూడా బాగానేఉన్నాయిలే: ఎట్లాగైనా, భగవంతుడు తనభక్తులను సంతోషపెట్టకుండా ఉండడు సుమా: "

రామన్న : "సిత్తం అవుదోస్లుగారూ! ఆనారాయణమూర్తి దయవల్ల ఈయేడు పదికాయలు కాచిందండి. మంచిబేరానికి అమ్ము, ఆసొమ్ములో నానాగలి నేను తెచ్చుకోవాలండి!" సుబ్బావధాన్లు: "నాగలి తెచ్చుకోవాలెనా: అయితే, రామన్నా: నాగలి అమ్మివేశావా ఏమి: ఎంత తెలివితక్కువపని చేశావోయి!"

రామన్న: "అమ్మక తప్పిందికాదండి. అవుదోస్లుగారూ: నియడు పొలంమీవొచ్చిన సొమ్ము కామందుకీయాల్సిన శిస్తుకు సరిపోక, నాగలి అమ్మి, ఆమొత్తం సర్దివేశానండి. నాకున్నది, ఒకేఒక నాగలి. అదిలేకపోతే చేతులు పడిపోయినట్టేనండి, బాబయ్యా:

సుబ్బావధాన్లు: "అరే-రే-రే: ఎంత పని చేశావు రామన్నా! సొమ్ము తక్కువైతే నా దగ్గరకి రాలేకపోయావుటోయి: అయితే నేమిలే. ఇప్పుడు మించిపోయిన దేమీ లేదు: ఆ నాగలి మళ్ళీ నీవు తీసుకురా నవసరం లేదులే: నా దగ్గర పాత నాగలి ఒకటి ఉన్నది. అది నీవు తీసుకో: కాని, రామన్నా, దానికొక లోటు ఉంది సుమా! దాని కర్రు కొన్నాళ్ళ క్రితం ఎక్కడో పోయింది. మరొక కర్రు వేయించుకుంటే, అది నీకు ఉపయోగపడుతుందిలే: కాబట్టి, రామన్నా, యిక దిగులుపడక సంతోషంగా ఉండు."

రామన్న: " అవుదోస్లు గారూ: మావంటి పేదోళ్ళమీద తమకి ఉన్న దయ ఇంతా అంతా కాదండి! ఆ నాగలి నా కిప్పిస్తే ఎంతో భారం తగ్గించినవారౌతారు తమరు. నాదగ్గిర చిన్న గడ్డపార ఒకటి కానరోజుల్నించి పడి ఉంది. అది కమ్మరివాని దగ్గరకు తీసుకెళ్ళి, ఎలాగో అతన్ని బ్రతిమాలి, నాగలికి కర్రు చేయించుకుంటా లేండి! అవుదోస్లు గారూ, తమ ఉపకారం మరచిపోలేను!"

సుబ్బావధాన్లు: "రామన్నా, మళ్ళా నీవు మమకారంలో పడుతున్నావు. భక్తులకు 'నా, నీ' భేదములుండవు! నిశ్చింతగా నీవు నా నాగలిని తీసుకో. ఇదుగో, యీ బుట్ట తీసుకొని, దీన్నిండా నారింజకాయలు మంచివి నాలుగు కోసి తెచ్చిపెడుదూ: వేసవికాలంలో దేహం చాలా కాక చేసింది!" అని అంటూ బుట్టి రామన్నవైపు చాచాడు.

రామన్న గడ గడ వణకుతూ: "బాబయ్యా, అవుదోస్లు గారూ: తమరు దేముళ్ళంటివారు. నన్ను మన్నించి యీసారికి క్షమించాల! రెండేళ్ళ క్రితం 100 రూపాయలు అవసరంకొద్దీ అప్పు తీసుకొచ్చాను. వడ్డీ రేటు వ 3—2—0. దాని తాలూకు వడ్డీ అయినా ఈ యేడు తీర్చివేదామని ఆశ. అంచాత, నా మీద దయ వుంచి, యీ పాపాత్ముణ్ణి...."

సుబ్బావధాన్లు యీమాటలువిని, కనుబొమ్మలు ముడిచి, కోపంగాఅన్నాడు "రామన్నా, దానికేమిలే: నిన్నునేను అడగడమే తప్పు: భక్తులకు జ్ఞానులకు స్వార్థచింత ఉండదుకదా అనుకొని అడిగాను: అడిగినందుకు బాగా సమాధానం చెప్పేవు: సరే, నేనిక పోతాను:"

అంటూ బయల్దేరాడు. రామన్నను యీమాటలు బల్లెపుపోటువలె హృదయంలో బాధించాయి. ఏదో ఘోరపాపంచేసినట్టు భావించాడు. వెంటనే సుబ్బావధాన్ల కెదురుగా నిలబడి, నమస్కరించి, చెంపలు వాయించుకొని, యీ విధంగా అన్నాడు: "అవుదోస్లు గారూ, తెలియక అలాఅన్నానండి: క్షమించండి,

(మిగతా 13 వ పేజీలో)

స్పానిష్ ప్రజలను ఎదుర్కొన్న సమస్య

ప్రజాస్వామ్యమా? నిరంకుశత్వమా?

20 వ శతాబ్ద ప్రారంభం నుండి నేటి వరకు స్పైన్‌లో జరిగిన సంఘర్షణలు

[కె. సత్యనారాయణ, బి. ఏ. (ఆనర్సు) బి. యల్.]

1902 లో అల్ఫాన్సో XIII రాజ్యానికి వచ్చాడు. అతనిని హత్య చేయుటకు అనేకసార్లు ప్రయత్నాలు జరిగినయి. అల్ఫాన్సో రాజు, గవర్నమెంటుకు చర్చికి గల సంబంధాన్ని బలపరచాడు, 1913 లో అతన్ని కాల్చి చంపాలని 3 సార్లు ప్రయత్నాలు జరిగినయి. కాని 3 సార్లు తప్పించుకున్నాడు.

1909 లో కాటలోనియాలో సమ్మె

1909 లో స్పెయినులో కొంతమంది పెట్టుబడిదారులు, మొరాకోలో గనుల పరిశ్రమ ప్రారంభించుటకు నిశ్చయించుకొన్నారు. ఈ పరిశ్రమకు సదుపాయముగా ఒక పెద్ద రైలుమార్గమును నిర్మాణం చేయుటకు (మొరాకోలో) స్పెయిను గవర్నమెంటు పూనుకొన్నది.

కాని మొరాకోలోని 'రిఫ్' జాతులవారు (Native Tribes) ఈరైలుమార్గమును నిర్మించుటకు వెళ్ళిన కార్మికులను ఎదుర్కొన్నారు. వీరితో యుద్ధంచేయటానికి కొంతసైన్యం కావలసి, స్పెయిన్ గవర్నమెంటు కాటలోనియాలో సైన్యం తయారుచేయుటకు ప్రయత్నించింది. కాటలోనియాలో కార్మికవాదం, సోషలిజం పూర్తిగా బలపడ్డాయి. అరాజకవాదానికి పుట్టినిల్లు కాటలోనియా. కొంతమంది పెట్టుబడిదార్ల లాభంకోసం కాటలోనియా ప్రజాసామాన్యాన్ని బలి ఇవ్వటానికి, కాటలోనియా ప్రజలు అంగీకరించక, గవర్నమెంటు మీద తిరగబడ్డారు. దేశంఅంతా పెద్ద సమ్మె జరిగింది. వీధులలో పోట్లాటలు జరిగినయి. ఫ్రాన్సిస్కో ఫెర్రర్ అను గొప్ప అరాజకవాదిని కాల్చేసింది గవర్నమెంటు. కాటలోనియనులు, కాథలిక్ మతాధికారులను చర్చిలను తిరిగి కాల్చేశారు. కాథలిక్ మతానికి బలమైన ప్రదేశమగు స్పెయిను దేశంలోనే. ప్రజలు యిటువంటిపనులు చేయటం, ప్రపంచంలో కొంత ఆశ్చర్యం, అలజడి కలిగించింది.

1909 నుంచి మొరాకోలోని కొండజాతులను వశం చేసుకోవాలని స్పెయిన్ గవర్నమెంటు చాల ప్రయత్నం చేసింది. 1921 లో మొరాకో దేశస్థులు స్పెయిన్ సైన్యాన్ని ఎక్కడికక్కడ తరిమివేశారు. దీనికంతాకారణం అల్ఫాన్సో XIII, అని ప్రజల ఉద్దేశ్యం.

తిరిగి నిరంకుశత్వం

1923 సెప్టెంబరు వరకు పరిస్థితులు యివి. సెప్టెంబరు 12 వ తేదీ, సైన్యసహాయంతో, ప్రిమో-డి-రివీరా అను సైన్యాధిపతి, నిరంకుశ నియంతృత్వాన్ని తిరిగి స్థాపించాడు. అల్ఫాన్సో రాజు నామకః రాజుగా ఉన్నాడు. పార్లమెంటు రద్దుపరుచబడెను. పట్టణ సంఘాలులేవు—వార్తా, పత్రికలకు స్వాతంత్ర్యం లేదు. కార్మిక కర్షకుల సంఘాలన్నీ అణచివేయబడెను. నాయకులు బంధింపబడ్డారు, తిరిగి స్పెయిన్ దేశస్థులు నిరంకుశత్వంలో చిక్కుకొని పోయారు. దేశంలో ఈవిధంగా, నిరంకుశత్వానికి, లిబరిలజానికి పోరాటం ఎక్కువై పోయింది. ఈవిధంగా 1931 వరకు సాగిపోయింది.

1931 ఎన్నికలు

1931 లో ప్రజాస్వామిక పద్ధతులమీద స్థానిక సంఘాలను ఏర్పరచుటకు, ఎన్నికలు జరుపుటకు నిర్ణయమయింది. ఈనిర్ణయమే స్పెయిన్ నిరంకుశాధికారులకు బల్లెపుపోటయింది. ఎన్నికలలో ప్రజాస్వామికవాదులే అధిక సంఖ్యాకులుగా ప్రతిచోట ఎన్నుకొనబడిరి. దీనితో రాచరికముకు దెబ్బతగిలింది. వేరే గత్యంతరం లేక అల్ఫాన్సోరాజు దేశమును వదలిపెట్టి వెళ్ళిపోవలసి వచ్చింది. అల్ఫాన్సోతో, రాజరికం నశించిపోయింది. ప్రజాస్వామిక పరిపాలన స్థాపింపబడెను. చిట్ట చివరకు స్వేచ్ఛ లభించింది. స్పెయిన్‌దేశం, కష్టజీవుల ప్రజాస్వామిక మని ప్రకటింప బడింది. చర్చికి రాజకీయ అధికారమేమి లేకుండా చేశారు. నష్టపరిహారమిచ్చి, భూమిని ప్రజలకొరకు గవర్నమెంటు వశం చేసుకొన్నది. లాటిఫండియాపద్ధతి తుట్టతుదకు రద్దుచేయబడెను. కాటలోనియాకు పూర్తిగా స్వాతంత్ర్యం యిచ్చేశారు.

ఈకార్యక్రమం చర్చికి, భూస్వాములకు, జమీందారులకు, ఏమాత్రం యిష్టంలేదు. బహిరంగంగా నిరసించే రోజులు పోయినవి, గూడుపుఠానీలు, రహస్య ఆలోచనలు బయలుదేరినయి. వీరంటే ప్రజలకు విరోధం ప్రబలిపోయింది. ధనికబలంగూడ లేకుండ చేసింది స్పెయిన్ ప్రజాస్వామికము.

1932 లో [illegible]కు వ్యతిరేకంగా, పెట్టుబడిదారు[illegible] జమీందారుల ఆధిపత్యం క్రింద, సైన్యం[illegible] బయలుదేరెను. ఈ విప్లవాన్ని గవర్న[illegible] అణచివేసింది. చర్చికి ఆస్తి లేకుండా[illegible] లేకుండా చేసినందులకు, చర్చి తరపున [illegible] క్రొత్తరాజ్యాంగమును చర్చి ఒప్పు[illegible]ంచాడు.

1933 లో తిరిగి ఎన్నికలు జరుపుటకు తీర్మానమయింది, ఇంతలో పెట్టుబడిదారులు, జమీందారులు, చర్చి, రాజరికవాదులు, భయంతో కూడుకొన్న మధ్యవర్గం వారు ఒక రాజకీయపక్షం (C. E. D, A)గా ఏర్పడ్డారు. వీరి అభ్యర్థులను ప్రతిచోట నిలిపారు. ఎన్నికలలో లక్షలకొలది ధనం వ్యయం చేశారు. విద్యాహీనులగు ప్రజలను భయపెట్టి, బెదరించి, లంచమిచ్చి వోటు చేయించుకున్నది ఈ ధనిక పక్షం. తీవ్రవాదులు అతి ధైర్యంతో ఉండి ఎక్కువ పని చేయలేదు, అందువల్ల ప్రజా సామాన్య వ్యతిరేకమగు ఈ ధనిక పక్షానికి కొంత అధికారం తిరిగి లభించింది. చర్చి విప్లవం ప్రారంభించింది. కాథలిక్ చర్చియొక్క ప్రధాన పత్రిక ఈ విధంగా ప్రచురించింది. "అవసరమైతే రక్తధారలు ప్రవహింపచేయుటకు మేము వెను దీయము. మాకు కావలసినది అధికారం. ప్రజాస్వామికం (Democracy) మాకు ఒక ఆశయం కాదు సమయము వస్తే ప్రజాస్వామికం లొంగితే లొంగుతుంది. లేకపోతే దానిని నాశనం చేస్తాం." దీని యొక్క సత్యం ఈరోజు పోరాటం వల్ల స్పష్టపడుతున్నది.

1934 లో తిరిగి నిరంకుశ పరిపాలన, కూలి నూటికి 40 నుంచి 60 వరకు తగ్గిపోయింది. దేశంలో దరిద్రం ఎక్కువైనది. ప్రజా విప్లవం బయలుదేరింది.

అస్టూరియా గనులలో పనిచేయు కార్మికులను కాల్చుట

అస్టూరియా రాజధానిలో, ఈ ప్రజా విప్లవం తీవ్ర రూపం దాల్చింది. 1934 అక్టోబరులో, కూలితగ్గింపు నిరసించు కార్మికులు, జీవించుటకు అవసరమగు కనీసపు కూలి యిమ్మని కోరిరి. యిది కూడ కాథలిక్ నిరంకుశ పాలకులకు కష్టమయింది. మాడ్రిడ్‌లో క్రిష్టియన్ గవర్నర్లు, మొరాకోనుంచి సైన్యములను తెప్పించి, ఈ అస్టూరియా గనులలో పనిచేయు కార్మికులను కాల్పించిరి, 5000 మంది చంపబడిరి.

గవర్నమెంటు యొక్క ఈ నిరంకుశ చర్యలు, స్పెయిన్ దేశస్థులు మరచిపోవుటకు గాని, క్షమించుటకు గాని వీలు లేనివి. దీనితో ప్రజలందరకు, కాథలిక్ చర్చి పరిపాలన కూలద్రోయుట అత్యవసరమని అర్థమయిపోయెను. వెంటనే, ప్రజాసామాన్య పక్షాలు అనేకము లున్నప్పటికి, ఈ ఫాసిస్టు నియంతృత్వమును కూలద్రోయు కొరకు, వారి వారి భేదములు మరచిపోయి, అందరూ ఒక ప్రజా సమ్మేళనముగా (Popular Front) ఏర్పడ్డారు.

1935 లో ఈ ప్రజా సమ్మేళనం బలపడినది, 1936 లో తిరిగి ఎన్నికలు వచ్చినయి.

1936 ఎన్నికలు

ప్రజాసామాన్య కార్యక్రమము నొకదానిని (Joint Popular Programme)ఏర్పరుచుకొని, అతివాద పక్షాలన్నీ (Left Parties)కలసి పనిచేయుటకు 1936 జనవరిలో 16 వ తేదీన, నిర్ణయించుకున్నాయి. కమ్యూనిష్టులు, సామ్యవాదులు, రిపబ్లికనులు, సిండికలిస్టులు, అందరు ఈ కార్యక్రమముతో ఒక ప్రణాళికను ప్రకటించారు. ఈప్రణాళికలో కార్మిక సంఘాల తరపున జాన్ ఆన్ డ్రేడ్ గార్లు సంతకం చేశారు. ఈప్రణాలికతో ప్రజాసమ్మేళనం (Popular Front) బహిరంగముగా ముందుకు వచ్చింది. ఈ ప్రజాసమ్మేళనమునకు వ్యతిరేకముగా, ఫాసిస్టులు (C. E. D. A.) రాచరికవాదులు (Monarchists) కన్సర్వేటివులు, అందరుకలసి ఒకమితవాద పక్షముగా (Right wing) ఏర్పడ్డారు.

ఫిబ్రవరి 16 వ తేదీన ఎన్నికలు జరిగినయి. ఎన్నికలు శాంతంగానే జరిగిపోయినయి. ఎన్నికల ఫలితము ఈక్రిందివిధంగా ప్రకటింపబడినవి.

అతివాదులు—266.

మితవాదులు—207.

దీనితో ప్రజాసామాన్య పక్షములకు సంపూర్ణజయం కలిగింది. ఈవిజయం పూర్తిగా చట్టసమ్మతమై, ఎన్నికల రూల్స్‌ప్రకారం పొందిన విజయం. ఫిబ్రవరి 19వ తేదీన మంత్రివర్గం ఏర్పరచబడెను. సినార్ అజానా ప్రధానమంత్రి అయాడు.

(మిగతా 12 వ పేజీలో)

నవశక్తి

9—2—38 బుధవారము

వర్కింగ్ కమిటీ నిర్ణయాలు.

బ్రిటిషు సామ్రాజ్యవాదులు బలవంతముగా మనపై రుద్దనున్న ఫెడరేషన్ పట్ల కాంగ్రెసు వైఖరి మరోకమారు స్పష్టముగను తీవ్రముగను వ్యక్తీకరించినందుకు ఆలిండియా కాంగ్రెసు వర్కింగు కమిటీని హృదయపూర్వకముగా అభినందిస్తున్నాము. ఫెడరేషన్‌ను సర్వవిధాల ఎదుర్కొనుటకు కాంగ్రెసు సంఘాలు, రాష్ట్రప్రభుత్వాలు, కాంగ్రెసు మంత్రులు మెట్టి మినహాయింపులూ లేకుండా గట్టిప్రయత్నాలు చేయవలెనని నిశ్చితమైన ఆర్డరు పుట్టించి నేడు. సహాయ నిరాకరణమునుకూడ స్పష్టముగా సూచించినది వర్కింగు కమిటీ. ఫెడరేషనును ప్రజాశయాలకు విరుద్ధంగా మనపై రుద్దినయెడల "గొప్ప విషమస్థితి యేర్పడుననియు" కాంగ్రెసు అప్పుడు సహాయ నిరాకరణోద్యమమును పునరుద్ధరింపవలసి యుండుననియు కాంగ్రెసు అధ్యక్షుడు సుభాస్ బోసు రణదుందుభిని మ్రోగించినాడు. కలకత్తాలో జరిగిన ఆలిండియా కాంగ్రెసు కమిటీ మీటింగులోనే ప్రత్యక్ష ప్రజాపోరాటమును సాగించవలెనని ఫెడరేషను తీర్మానముపై సామ్యవాదులు తెచ్చిన సవరణయొక్క అంతర్యమును కాంగ్రెసు వర్కింగు కమిటీవారు బొంబాయిలో గుర్తించినందులకు వందనీయులు. మంత్రులప్పుడు తప్పక రాజీనామా నివ్వవలసి యుండుననుట నిర్వివాదాంశము. ఈ ఫెడరేషను సమస్యపై బ్రహ్మాండమగు ప్రత్యక్ష ప్రజాపోరాటమునకు "సారాహుషార్" బొంబాయిలో నివ్వబడిందని దేశీయులెల్లరు గ్రహించెదరుగాక యని కోరుతున్నాము.

"అల్లదిగో స్వాతంత్ర్య పోరాటము వచ్చుచున్నది—నడుము కట్టుడని" ఒకవంక సమరాహ్వానమిచ్చి వేరొకవంక వెనుకడుగు వేయుట మాత్రము శోచనీయము. స్వదేశ సంస్థానాలలో కాంగ్రెసుసంఘా లుండరాదనియు కాంగ్రెసు పేరిటనచ్చటమెట్టిపోరాటము సాగరాదనియు వర్కింగు కమిటీవారు తీర్మానించుట మాత్రం బాగులేదు. "కాంగ్రెసు కోరు" పూర్ణ స్వరాజ్యము" ఒక్క బ్రిటిషు ఇండియాకు మాత్రమే కాదు, స్వదేశ సంస్థానాలకు కూడా వర్తించునని తీర్మానములోనే స్పష్టీకరించుచు కాంగ్రెసు పేరిట అక్కడ పోరాటము సాగకూడదని చెప్పుటలో అర్థం లేదు. ఫెడరేషనును ఎదుర్కొని తీరవలెనని అంత గట్టిగా నిర్ణయించుటకు అందు స్వదేశ ప్రభువుల ప్రాబల్య మధికముగ నుంటా టాకటీయుని వర్కింగు కమిటీవారు అంగీకరించియున్నారు. ఇక సంస్థానాలలో హద్దుపద్దూ లేక విచ్చలవిడిగా చెలరేగుచున్న తీవ్ర నిరంకుశవిధానాన్ని ప్రతిఘటించుటకు కాంగ్రెసే నిజముగ పూనుకోవలసి యున్నది. అట్టి సందర్భములో స్వదేశ సంస్థానాలలోని ప్రజలు కాంగ్రెసు జరుపు పోరాటము నిల్లు తుదముట్టించుట యొంతమాత్రము రాజనీతి కాదు. సంస్థానాలలో మరింత దారుణంగా ఉన్నాయి ప్రజల పరిస్థితులు. మహాత్ముని "రామరాజ్య" మగు మైసూరులో జాతీయ జండాను కాలిక్రింద త్రొక్కి పారేస్తున్నారు అధికారులు. స్వాతంత్ర్యయోధులు జండాకొరకు ప్రాణార్థమై నడుముకట్టి నిలబడ్డారు. నాగపురంలో జండాకు పరాభవము జరిగినప్పుడు భారతదేశ మంతయు నొక్కుమ్మడిగా సామ్రాజ్యవాదముపై బడి చీల్చి చెండాడి విజయపతాకను నిలువబెట్టినపుడు మైసూరును మాత్రము వేరు దృష్టితో చూడవలసిన పని యేమి? సామ్రాజ్యవాదములో రంగు భేదములు లేవు. "శ్వేతవర్ణుల" సామ్రాజ్యవాదమెంత గర్హణీయమో, నల్లవారి నిరంకుశత్వము అంత అసహ్యాకరమే. కాంగ్రెసు నియమావళి స్వదేశ సంస్థానాలలో అట్టి పోరాటాన్ని అంగీకరించుటకు అడ్డుదగులుచో హరిపురంలో అవసరమైన మార్పులు చేయవలసి యుండును.

రాజకీయ ఖైదీల నిరశనవ్రతమును ఖండించుచు వర్కింగుకమిటీవారు చేసిన నిర్ణయముకూడ చాల విచారకరమైనది. చిరకాలము నుండి చెరసాలలలో [illegible] పడి మ్రగ్గుచున్న స్వాతంత్ర్య [illegible] పోరాటమే యీ అన్న [illegible] వ్రతము. [illegible] డే డక్కా జైలులోమున్సీ [illegible] పోరాటమున ఆహుతియైనాడు. [illegible] లలో పూనిన నిరాహారదీక్ష [illegible] యాన్ని కలచివేసింది. [illegible] తీవ్రదృష్టిని ఆకర్షించినది. [illegible] కూడ కలుగచేసినది. [illegible] కుండానే ఉత్సాహం [illegible] అనేకమంది జైళ్ళలో మ్రగ్గుతునే [illegible]న్నారు. కాంగ్రెసు మంత్రులున్న రాష్ట్రములలో సైతమింకా దేశసేవకులు చెరసాలలలో కృశించుచున్నప్పుడు ప్రభుత్వోద్యోగులు [illegible] సికందర్ హయ్యత్ ఖాను ప్రభుత్వ [illegible]ములో నున్న వంగదేశ ఖైదీలకు [illegible] కల్గునని నిరాశ కల్గుటలో [illegible]మున్నదిః ఊటీబ్యాంకు దోపిడీకేసు ఖైదీలు, మదరాసు బాంబుకేసు ఖైదీలు రాజకీయ ఖైదీలే. కారని మదరాసు ప్రధాని రాజాజీయొక్క అనాలోచితము అసందర్భము దుస్సహము నయిన ప్రసంగమును గాంచినప్పుడు ఏయువకుని రక్తము కెత్తదు? ఏరాజకీయ [illegible] నిరుత్సాహము జనింపదు? నిజముగా ఖండించవలసినది రాజాజీవంటి బాధ్యతగల మంత్రుల యిట్టి దుడుకు ప్రసంగములు. శాసించవలసినది కాంగ్రెసు మంత్రులను వెంటనే తమ రాష్ట్రములలో ఒక్కరాజకీయ ఖైదీకూడా ఉండరాదని. గవర్నరడ్డుదగులుచో యీ సమస్యపై రాజీనిచ్చిరమ్మని ఆజ్ఞాపించవలసినది. ఏనాడు కాంగ్రెసు అధికారములో నున్న ఏడు రాష్ట్రములలో ఒక్క రాజకీయ ఖైదీయైనను యుండదో నాడే రాజకీయ ఖైదీల విడుదలాందోళనకు నిజమైన బలం చేకూరును.

రాజకీయ ఖైదీలుమాత్రం ప్రశంసార్హంగా ప్రవర్తించిరి. మహాత్ముడు కోరినదే తడవుగా అండమానులలో ఖైదీలు తమ వ్రతమును వీడిరి. ఇప్పుడు వర్కింగుకమిటీ తీర్మానంవారికి తంతివార్తలకంగా చేరగానే దీక్షను మానివేసిరి. కాంగ్రెసుపట్ల వారు చూపిన భక్తి, శిక్షణము లద్వితీయమైనవి.

మన దురదృష్టవశమున ప్రస్తుత కాంగ్రెసు పార్లమెంటరీ నాయకత్వము ప్రజాందోళనను సమ్మెలను సవతితల్లి ప్రేమతో చూచుచున్నది. స్వాతంత్ర్యపోరాటానికి వన్ని 'రిహార్సల్సు' అని గుర్తించకున్నది. సమ్మెల వల్ల దౌర్జన్యము ప్రబలునేమో యని అడుగడుగునకు నాయకులకు శంక అనవసరము. మహాత్మునివంటి అహింసావాది ప్రారంభించిన అసహాయోద్యమము హింసారూపం దాల్చి తీరునని అప్పట మితవాద నాయకులు శంకించలేదా? ఏ చౌరీ చౌరాలోనో బొంబాయిలోనో అది హింసారూపం దాల్చినప్పుడు అది మహాత్ముని బోధలవలననా? అల్లే దేశంలో అశాంతి విపరీతంగా ప్రబలినప్పుడు కొన్నిచోట్ల అఘాయిత్యాలు మన మెంత జాగరూకత వహించినను కలుగవచ్చును. కాని దానికి మనము బాధ్యులమా? చౌరీచౌరా హత్యలకు మహాత్ముడు బాధ్యుడా? అందుచే తాత్వికదృష్టి కావు ప్రధానం మనకు. ఈ సమ్మెలన్ని రాబోయే అంతిమ స్వాతంత్ర్య పోరాటానికి ఛాయలు. ఆ దృష్టితోనే వీటిని గమనించినప్పుడు సానుభూతితో వీటిని పరిష్కరింపబూనినప్పుడు స్వాతంత్ర్య పోరాటము మెల్లక్కుచుండును. ఫెడరేషను సిద్ధాంతముపై బ్రహ్మాండమైన పోరాటాన్ని ప్రారంభింపగోరు కాంగ్రెసు మహాసభ యీ సమ్మెలను స్వాతంత్ర్య భాగంగా అంగీకరించినప్పుడే శాస్త్రీయమైన పద్ధతులపై సమగ్రమైన స్వాతంత్ర్య పోరాటమును సాగించి గమ్యస్థానమునకు దేశమును చేర్చగలదని సవినయముగా మనవి చేయుచున్నాము.

★ వ్యాఖ్యలు ★

కాంగ్రెసుసంఘాల యెన్నికలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాల యెన్నికల రట్టు ఆలిండియా కాంగ్రెసు వర్కింగు కమిటీవారి వరకు వెళ్ళింది. అన్ని రాష్ట్రాలలోకి ఆంధ్రదేశం అగ్రస్థానం వహించివున్నారు ఎన్నికల అన్యాయాలను గూర్చిన అర్జీలలో. అన్ని ఎలెక్షను పిటీషనులను విచారించడానికి ఆలిండియా వర్కింగు కమిటీవారు పూనుకొనుట అసంభవము. అభిప్రాయాలు బలమై రాజకీయ కక్షలమధ్య వివాదాలు ప్రబలినప్పుడు అనుమానానికి ఆక్షేపణకు అవకాశం లేనిరీతిగా మెలగాలి అధికారంలో వున్న పెద్దలు. కాని ఆంధ్రరాష్ట్రంలో కంచెయే చేనుమేసింది. కాంగ్రెసు ఎలెక్షను ఆఫీసర్లె కొన్నిచోట్ల కపటవేషధారులైనారు. అధికారులు వారికండయై నిల్చి తమపదవులను నిల్పుకొనుటే పరమావధిగా పెట్టుకొన్నారు. బందరు బెజవాడ ప్రాంతాలలో "అహింస, సత్యము" పేట అనేక అఘాయిత్యాలు జరిగాయి. అందుచేతనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభనాడు అనేక వందలమంది ప్రజలు అధికార్ల దుండగాలపట్ల అసహ్యాన్ని వెల్లడించారు.

★

ఈనెలలో జరుగుతున్న జిల్లా, తాలూకా, కాంగ్రెసు సంఘాల యెన్నికలలోనైనా శాస్త్రన్యాయంగా ప్రవర్తించడానికి యీప్రజాందోళన పనికివస్తుందేమోయని ఆశించుచున్నాము. మార్చిలోకాని జరగవని యనుకొన్న యీ యెన్నికలు ఆకస్మికంగా యీనెలలోకి మార్చబడ్డాయి. హరిపుర యాత్రానిమగ్నులై యున్న కాంగ్రెసు వాదులకిది యెంత అసౌకర్యమో గుర్తింపకపోవుట శోచనీయము. మార్చి నెలలో మ్యునిసిపలు యెన్నికలు జరుగునని గవర్నమెంటువారు ప్రకటించుటమే యీతొందరకు కారణముగా కనిపిస్తోంది. సంవత్సరము పొడుగునా కాంగ్రెసు కార్యక్రమాన్ని నిర్వహించవలసిన బాధ్యతగల కాంగ్రెసు సంఘాల యెన్నికలు ఇంత హడావిడిగా జరుపుట శోచనీయము.

★

పట్టాభిగారీమారు క్రొత్తపద్ధతిని అవలంబించేరు. ఎన్నికోద్యోగులుగా ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులనే వేయుట పరిపాటియైయుండే యీసారి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆయా జిల్లాలనుండి ఎన్నుకోబడ్డ రాష్ట్రకాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులను ఎలెక్షను ఆఫీసర్లుగా ప్రకటించడంలోని అంతర్యమును ఆంధ్రమహాజనులు గ్రహింపవలెను. కొన్ని జిల్లా కాంగ్రెసుసంఘములు సామ్యవాదుల చేతులలో నున్నాయి. కాని ఆంధ్రరాష్ట్ర వర్కింగుకమిటీలో ఒక్క సామ్యవాద సభ్యుడైనను లేడు. పశ్చిమ గోదావరి జిల్లా, పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘాలు సామ్యవాదుల చేతులలో నున్న సంగతి అందరకూ తెలిసినదే. వీరిచేతులలో నుండి యీ ఎన్నికలను తీసివేయుటకు కానిచో యీ క్రొత్తపద్ధతియొక్క ఆవశ్యకత యేద్దియో పట్టాభిగారు చెప్పగలరా? పేట బాపయ్యగారి చేతులలోనుండి మరుపిళ్ళ చిట్టిగారికిన్ని అల్లూరి సత్యనారాయణగారినుండి కొమ్మారెడ్డి పెరుమాజనేయులుగారికిన్నీ యెన్నికోద్యోగము పట్టాభిగారి కలంపోటువల్ల ఒక్కక్షణములో మార్చబడినది. వీరి అధ్వర్యముక్రింద ఎన్నికలు న్యాయముగ జరగవనియా పట్టాభిగారి భయము? పోనీ! వివాదాస్పదము కాని మనుష్యులను వేద్దామని పట్టాభిగారూహించిరా? అట్లూహించినచో వారికి దొరకినవారు మరుపిళ్ళ చిట్టిగారును, ముగ్గిరాల బలరామకృష్ణయ్యగారునా? రాష్ట్రకాంగ్రెసు యెన్నికలలో వారిరువురిపై నెన్ని తీవ్రమైన ఆక్షేపణలు వెలువడి యుండలేదు? ఎట్టి అసందర్భాలకు పాల్పడుటకైనను వెనుదీయని సాహసీయులు వారను అభిప్రాయం ప్రతికక్షులలో తీవ్రంగా ప్రబలియున్నపుడు పట్టాభిగారివంటి పెద్దనాయకుడు చేయవలసిన పనేనా యిది?

★

మరో రహస్యమున్నదిందులో. రాష్ట్ర కాంగ్రెసు యెన్నికలలో సభ్యులర్జన్ని బ్రహ్మయ్యగారి పేరనే వెలువడ్డాయి. ఇపుడీ ఎన్నిక సభ్యులర్జు పట్టాభిగారిపేరుతో వస్తున్నాయి. ఇదివరలో జరిగిన తగవు తిరిగి రాకుండా శ్రీ డాక్టరుగారే యీప్రేమను పూనుకొన్నారని తలంచుచున్నాము. కాని యీ యెన్నికోద్యోగాలు మార్పుమాత్రం అంత ఆశాపూరితంగా కనబడుటలేదు. ప్రసిద్ధ నాయకులగు పట్టాభిగారికీచర్యలు గౌరవము నుతెస్తాయో కళంకము నాపాదిస్తాయో ఒకసారి చేయివేసుకొని ఆలోచించమని కోరుచున్నాము.

—

కాకినాడ విద్యార్థి సంఘము

పై సంఘమును స్థాపించి 6 నెలలయినది. అప్పటినుంచి విద్యార్థుల హక్కులకొరకు శక్తికొలది పాటుపడుచున్నది. అన్నిపక్షాలదేశ నాయకులకు (కాకినాడవచ్చినవారికి) ఆహ్వాన పత్రాలు అర్పించింది. చిన్నసహాయనిధికిప్పుడు విరాళాలు వసూలు చేయుచున్నారు.

ఇటీవల కాలేజీ ప్రిన్సిపాలు పెద్దాడ రామస్వామిగారు కార్యదర్శిని పిలిపించి యీ యూనియనును రద్దుచేయవలసినదనిన్ని లేనిచో కాలేజీలోని యితరఅన్ని సంఘాలను రద్దుచేయవలసివచ్చుననిన్ని చెప్పినారు. విద్యార్థులు యూనియనును రద్దుచేయుటకేమాత్రము సుముఖముగాలేరు. రాజమండ్రిలో విద్యార్థుల స్వాతంత్రదినమునాడు సమ్మెకూడచేసినను అధికారులు చర్యదీసుకోలేదు. ఆంధ్రదేశంలో అనేకచోట్ల విద్యార్థులు తమహక్కులకై సమ్మెలు చేసియున్నారు. శాంతముగా పనిచేసుకుపోతున్న యీ యూనియనుపై ప్రిన్సిపాలుగారు అనవసరంగా దాడివెడలి అలజడికి కారకులు కారని ఆశించుచున్నాము. అట్లువారు అనవసర జోక్యం కలగ చేసుకొనేయెడల విద్యార్థులు ధైర్యంగా తమ హక్కులకై నిలబడుదురనియు, పౌరులు వారికండయై నిల్తురనియు తలంపబడుచున్నది.

ఇట్లు
పురవాసి

★ పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ మహాసభలు ★

ప్రత్యేక ప్రతినిధి

కామ్రేడ్ మద్దూరి అన్నపూర్ణయ్య



మహాసభ కర్యక్షత వహించారు.

"ఇది ఒక మంతల సభయా చిన్న కాంగ్రెసా? యని భ్రమ కల్గుతోంది యీ [illegible] ఉన్న యీ అసంఖ్యాక జనాన్ని చూస్తే. ఇట్టి మహాసభకు అధ్యక్షునిగా నుండు భాగ్యం కల్గినందుకు ధన్యుడను." అని కామ్రేడ్ అన్నపూర్ణయ్యగారన్న ఆఖరి వాక్యాలు పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ మహాసభ మెంత వైభవోపేతంగా నడిచిందో వెల్లడిస్తున్నాయి. "మనము కాంగ్రెసు మహాసభనే యిక్కడ జరుపవలసి వచ్చినట్టున్నది సత్యం (అల్లూరి సత్యనారాయణ) ధాటీలో చెపితాం ఆహ్వాన సంఘాన్ని" అని కామ్రేడ్ కమలాదేవి మొదలైన ప్రశంసా వాక్యాలు [illegible] యేర్పాట్లుమొదలైన ప్రాశస్త్యాన్ని వ్యక్తీకరిస్తోంది. ఏర్పాట్లు పెట్టె తట్టుకొని సభకోనికి రావడం, అన్నం పెట్టడం, అస్వాభావిక వైభవం కనపడలేదు అంకలదోలేరులో. కాకినాడ కాంగ్రెసు మహాసభకు వచ్చిన ప్రతినిధులకు విస్తు పోయేటంత అన్నదానం చేసి ఆంధ్రుల ఆతిథ్యాన్ని పరి మాపిస్తామనే అంక్షించిన్న దుగ్గిరాల

కామ్రేడ్ [illegible] కమలాదేవి



మహిళాసభ కర్యక్షత వహించారు.

గోపాలకృష్ణుని మాట యీ సంవత్సరంలో జ్ఞప్తికి వస్తోంది. అంకలదోలేరులో పూటకు రెండు వేల మంది ఆవలీలగా లేచేవారు. సంగీత కచ్చేరీలు, హరికథలు, (నందనార్) సన్నిస్తులు మహాసభల కెంతో వన్నె పెట్టాయి.

బ్రహ్మాండమైన స్వాగతం.

రాజమండ్రినుండి అధ్యక్షులయిన అన్నపూర్ణయ్యగారు భార్యా బిడ్డలతోను, ప్రారంభోపన్యాసకురాలగు కామ్రేడ్ కమలాదేవిగారితోను వస్తూండగా నిడదవోలుకే ఎదురెళ్ళినారు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు సత్యం. రాయిష్టు సోదరుడు దాసిరాజుగారున్ను, అద్దాల అరవాలరాజు ప్రభృతులునూ కూడ నిడదవోలు స్టేషన్ లోనే వారికి స్వాగత మిచ్చినారు. 30 వ తేదీ ఉదయం 10 గంటలకు అంకలదోలేరు చేరేసరికి బ్రహ్మాండమయిన స్వాగత సన్నాహంలో ఎదుర్కొన్నారు ఆహ్వాన సంఘంవారు. విప్లవ నినాదాలతో దిక్కులు పిక్కటిల్ల జేయుచున్న వాలంటీర్లు అధ్యక్షులు, కమలాదేవిగారికి గార్డు ఆఫ్ ఆనర్ యిచ్చిన పిదప ఊరేగింపు ఉత్సవం ఊళ్ళోకి సాగిపోయింది.

జనసాగరం.

మధ్యాహ్నం 3½ గం॥ల పదకు విషయనిర్ణయ సభ నడచిన తర్వాత తిరిగి బ్రహ్మాండమైన ఊరేగింపు ఉత్సవం గ్రామవీధులనుండా సాగింది. అసంఖ్యాక జనం. వీధులలో తిరుగుతంపల్ల కావలసినంత పూరి రేగింది. ఆకాశం చిల్లులు పడేటట్లు, విప్లవం వర్ధిల్లాలి, సామ్రాజ్యవాదం నశించాలి, జమీందారీ పద్ధతి రద్దు కావాలి, కాంగ్రెస్, రైతు కూలీ సంఘాలకు జై యని మైమరచి ఉత్సాహవంతులగు యువకులు కేకలు వేస్తూ బారులు తీర్చి నడుస్తూంటే యెంత స్థబ్ధుడికైనా రక్తం ఉడుకెత్తింది. ఊరేగింపు మెల్లగా ఊరుబయట నున్న మైదానంలోకి చేరింది. ఆకాశాన్ని అంటుతోన్నదా యన్నట్లుండి జండా స్తంభం. మహావక్త చెరుకువాడ నరసింహం గారు మహాజనుల యెదుట మహోపన్యాసమిచ్చి జండాను ఎగురవేశారు. పులకాంకిత గాత్రముతో జాతీయ జండాకు జై యను కేకలు మిన్ను ముట్టేయి.

మహాసభ.

మహాసభా మంటపానికి అన్నపూర్ణయ్య, కమలాదేవిగార్లు చేరేసరికి పెండాలంతా జనులతో కిక్కిరిసి యుండెను. 10 వేలమంది ప్రజలు, మూడు వందల స్త్రీలతోసహా నాయకుల సందేశాలను విను కుతూహలంతో వేచియున్నారు. సభ చూడగానే కడుపు నిండి పోయేటట్లువుంది. సభలో అధిక సంఖ్యాకులు రైతులు, కూలీలు. "భోజనాలకి యింటికి పోనక్కరలేదు—యిక్కడే పెడతాం—" అని అధ్యక్షుని అనుమతి లేకుండానే ఆదుర్దాతో కేకలేస్తూండేవాడు కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ. ఆహ్వాన సంఘాధ్యక్షులగు నయ్యపరాజు రామగోపాలకృష్ణంరాజుగారు స్వాగతోపన్యాసాన్ని ముచ్చటగా మూడు ముక్కలతో ముగించేశారు. అల్లూరి సత్యనారాయణ అన్నపూర్ణయగారిని కమలాదేవిగార్ని పరిచయం చేశారు. [illegible] ఒక అరగంట సేపు [illegible] స్వాతంత్ర్య పోరాటానికి [illegible] దాన్నిగూర్చి యింగ్లీషులో "[illegible]" [illegible] పల్కింది కవయిత్రి కమలా[illegible] చదివింది ఆంధ్రంలో [illegible] చెరుకువాడ. [illegible] కంటె అనువాదంగా [illegible] దాసు ఇన్నయ్యరెన్నుకంటుట. [illegible] అన్నపూర్ణయ్య. కమలా[illegible]

కామ్రేడ్ కమలాదేవి



మహాసభను ప్రారంభించారు.

పంచరత్నాలు "అల్లూరి సీతారామరాజుతో మైత్రిని నెరపిన అన్నపూర్ణయ్యా:" అన్నారు. 'చెప్పుల విరుగు' చేచిప్పు ముట్టించిన సింగమా యన్నారు 'కాంగ్రెసు' పత్రికను ఘనముగ నడిపిన కలం వీర, అన్నారు. 'నవశక్తి' చే నవశక్తిని సగల్పొల్ప జూచిన నాయకుడా యని ప్రశంసించారు. వీరనారీ శిరోమణి కమలాదేవిని వేయి విధాల వినుతించారు.

అధ్యక్షుడు కామ్రేడ్ అన్నపూర్ణయ్య లేచే సరికి 6 గంటలు దాటింది. అప్పటికే చాల సేపు ఆసీనులై యున్న అసంఖ్యాక జనానికి కాస్త ఊపిరి పీల్చుకో దానికి వీలు లేనంత లొక్కడి. "కలకంఠి కమలాదేవి కోకిలగానం వెనుక," చెరుకువాడ వారి చెరుకు రసాను వాదం చెవులకు వింపొనర్చిన పిదప నా మాటలు చప్పగా వుంటాయి." అనే ఉపోద్ఘాతంతో అన్నపూర్ణయ్యగారు లేచినప్పుడు యిది నిజంగా అహైర్యప్రకటనమా? అస్వాభావిక నమ్రతతోకూడిన ఫలోక్తియా యని అనుమానించాను. నాల్లెనే అనుమానించిన నరసింహంపంతులుగారు [illegible] రికమువల్ల కల్గిన చనువుతో లేచి అధ్యక్షులవారు [illegible] గంటలోనే ముగిస్తారు— శాంతంగా కూర్చోండి యని అందరినీ హెచ్చరించారు. అనర్గళధారతో అరగంట కాదు— మూడు అరగంటలసేపు అతి గంభీరంగా ఉపన్యసించే సరికి అందరికీ ఆశ్చర్యమైంది.

"స్వాతంత్ర్యమా —సామ్యవాదమా" యను సమస్యపై మాట్లాడుతూ "పెళ్ళి అయితేకాని పిచ్చి కుదరదు— పిచ్చి కుదిరితేనే కాని పెళ్ళికాదు" అను సామెతవలె నున్న యీ సమస్యలని పోలిక చూపి స్వాతంత్ర్యం వస్తేనేకాని సామ్యవాదం రాదని సామ్యవాద వైఖరి లేనిదే స్వాతంత్ర్యం సిద్ధించదని సహేతుకంగా నిరూపించిన ప్పుడు "ఆహా! యేమి సుబువుగా మాట్లాడుతున్నారురా" [illegible]పించింది. సంపూర్ణ స్వాతంత్ర్యం అనుభవి [illegible] ఇంగ్లాండులోని నిరుద్యోగుల హాహాకారముల [illegible]. "రవి యస్తమింపని బ్రిటిషు సామ్రాజ్యమునకు" కేంద్ర నగరమైన లండను పట్టణం యొక్క స్థితిని గూర్చి కవివర్యుని వర్ణనము వినిపించినప్పుడు చప్పట్లు మరిసి పోయాయి." ఆ చివర ఆకాశాన్ని అంటుకుంటూ ఉన్న దివ్య సౌధాలలోని ప్రజలు అజీర్ణబాధచే సోఫాలపై దొర్లడం. ఈ చివర మొండిగోడల యిళ్ళల్లో కటిక నేలపై తన్నుకొనుచున్న అసంఖ్యాకుల ఆకలిచిచ్చు— లండనులోని ఈ భయంకర దృశ్యాన్ని అనుపమ వాగ్ధాటిలో వర్ణించారు అన్నపూర్ణయ్య గారు. మంత్రివర్గాలను గూర్చి మాట్లాడుతూ ప్రజల యొక్క విమర్శ పరిజ్ఞాం దోళన మంత్రి వర్గాలకే బలకరమని నిరూపిస్తూ ఫ్రాంసులో బ్లమ్‌ప్రధాని పోయిన వర్షమున నెట్లు ప్రజాందోళననుపూర్తిగా ఉపయోగించుకొని శత్రు దాడిని చీల్చిచెండాడేదో. శలవిచ్చి నప్పుడు ఉత్సాహం మిన్ను ముట్టింది. చైనాలో కమ్యూనిస్టుల చిత్రవధ, జాతీయవాద నాయకుల చేష్టలు స్వాతంత్ర్య పోరాటాన్ని చాలవరకు యెట్లు సన్నగిల్ల చేసాయో విపులంగా వర్ణించి ప్రస్తుతం మన దేశంలో బీహారు రాష్ట్రంలో సామ్యవాదులను, రైతు సేవకులను కాంగ్రెసునుండి తరిమివేయుటకు కాంగ్రెసునాయకులు చేయుచున్న ప్రయత్నాలతో పోల్చినపుడు సభ అంతా ఐక్యకంఠంతో రైతు సంఘాలకు జయధ్వనులు చేసింది. బీహారులో కాంగ్రెసునాయకులకు జమీందారులకు జరిగిన రాజీ వల్ల రైతులకు తీరని నష్టం వాటిల్లినపుడు మొరపెట్టుకొనడానికి వారంతా సభచేసి తమ నాయకుడైన స్వామి సహజానందును పిలిస్తే వారిని రాకూడదని నిషేధించడాన్ని తీవ్రంగా విమర్శించిరి. కాంగ్రెస్‌సంఘాలిట్లు కంచెయే చేనును మేసినట్లు నిరంకుశంగా ప్రవర్తిస్తే పేదరైతులకు దిక్కేమిటి యన్నారు: "ఏడవడానికైన మనకు హక్కులేదా?" అని ఉద్రేకంతో అన్నపూర్ణయ్యగా రన్నపుడు జనానికి వాగా వేడెక్కెసింది. ఆదినుండి అంతందాకా ఆ వేడిని నిలబెట్టేడు కామ్రేడ్ అన్నపూర్ణయ్య. అధ్యక్షోపన్యాసం కాగానే సానుభూతి తీర్మానాలతోను, వివాదం లేని కొన్ని తీర్మానాలతోనూ నాటికి సభ ముగిసింది.

పాటకచ్చేరి.

రాత్రి 9 గం॥ లకు తిరిగి మంటపమంతా కిటకిటలాడుతోంది. వరిజలతో, ఆ లచ్చిరాజుగారి పాటకచేరీలక్షణంగా నడిచింది. గంభీరనాత్రం, లక్ష్యశుద్ధి, అప్పుడు గానాలాపన అన్ని ఆకర్షణీయంగా ఉన్నాయి. ఆలాపంలోకూడ అతి మనోహరంగా పాడేరు. అయితే అప్పుడే హరికథకూడా జరుగవలసి వచ్చుటచే అర్ధరిగా ఆపేయవలసివచ్చింది. బాలబ్రహ్మానందదాసుగారు రసవంతంగాచెప్పిన నందనార్ హరికథ ఆనందం ప్రసాదించింది.

రెండవ రోజు

31 వ తేదీ ఉదయం విషయనిర్ణయసభ జరుగుతున్నది. మహాసభామంటపములో చెరుకువాడవారి ఉపన్యాసం చురుకుగావెళ్లుతోంది. "అదిగో నిప్పంటుకొన్నది," అని కేకవినపడింది. సభలు వాటిఅంతట అవియే ఆగిపోయాయి. వంటశాలఒకవైపు అంటుకొన్నది. కామ్రేడ్ సూరపరాజు యింటిమీద ఉన్నాడు అప్పుడే సుందరయ్య కాలుతూన్న ఇల్లు త్వరగా యెక్కేశాడు. అందరూ తలొక చెయ్యి వేసారు. పక్కనున్న దూడలపాకకూడా అంటుకొన్నది. అంతటితో ఆగిపోయింది. క్రింద నేసూ నాల్గు ఆకులు లాగేను. సుందరయ్యకు చేతిమీద కొంచెం దెబ్బతగిలింది. కామ్రేడ్ బంగారాజుకు కాస్త కాలింది చేతిపై. ఆట్టే నష్టంలేకుండా ఆగిపోయింది.

జిల్లా మహిళాసభ.

అగ్నిహోత్రుని ధర్మమాయంటూ 11 గం॥లకు జరగవలసిన స్త్రీలసభను మధ్యాహ్నం రెండుగంటలు దాకా ప్రారంభంచేయడానికి వీలుకలుగలేదు. స్త్రీల సభనుగూర్చి వ్రాయడానికిముందు దానిచరిత్రను సంగ్రహంగా చెప్పాలి. అన్నపూర్ణయ్యగారు ఆరహస్యం కాస్త బయటపెట్టినారు. అసలుఆడవాళ్ళు సభకు వస్తారాయని అనుమానం ఉండేదట. అంతా యీ ప్రాంతంలో క్షత్రియబృందం. చెప్పరాని ఘోషా. అందుచే ఈ క్షత్రియ యోధులు తమ అతివలను అంతఃపురాలనుండి అవతలకు రానియ్యరు. యువకులు కొందరు తమ భార్యలను బయటికి తెచ్చి జైలుకు పంపేరు. ఉద్దరాజు రామం తన భార్యను 1932 లో బయటకు తెచ్చి చెరసాల కంపినందులకు ఆ దంపతులు పడిన బాధ యింతయని

కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు.
సభ జయప్రదంగా జరపడానికి తీవ్ర కృషి చేశారు.

చెప్ప నలవికాదు. 'రాజు' శబ్దం లాగేసి జందెం తెంపేసినందుకు సత్యం ప్రభృతులు పడిన పాట్లకు మితిలేదు. కొత్తపట్నానికి క్షత్రియ యువతులు తెగించి వచ్చి జైలుకు కూడా వెళ్ళేరు. ఈ 'తోకతెగని నక్క' లన్ని ఊరుకుంటాయా? భూపతిరాజు వెంకమ్మగారు ఘటం వేశారు. మహిళాసభను జయప్రదంగా సాగించాలని కంకణం కట్టిందామె. ఓపిక వడి వెలమలను పోగు చేసింది. నాల్గువందల నారీమణులతో సభ కలకల్లాడింది. ఘోషాను వదవన్ని వచ్చేశారు కోమటులు కుప్పతిప్పలుగా. వెంకమ్మగారే ఆహ్వానసంఘాధ్యక్షులు. వల్లభనేని శీతామహాలక్ష్మమ్మగారు సభను ప్రారంభించేరు. పక్కా సామ్యవాదిలా ఉపన్యసించింది. కృష్ణాజిల్లా మహిళాసంఘాధ్యక్షురాలుగా విరామం లేకుండా పనిచేస్తున్న దామె. చెరసాల నలంకరించిన వీరనారీమణి. గుడివాడ తాలూకాలో కాంతలు సత్యాగ్రహపు విషమ రోజులలో నెన్ని కడగండ్లు పడవలసివచ్చిందో చెప్పనలవికాదు. శీతామహాలక్ష్మి కారలను పన్నెకెక్కిన [illegible]నకం వంటిది. గౌరవించ

కామ్రేడ్ సీతామహాలక్ష్మమ్మ



మహిళాసభను ప్రారంభించారు.

పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ మహాసభలు

(ప్రక్క పేజీ తరువాయి)

లేకపోయారామెను పట్టాభిగారి కృష్ణాజిల్లావారు కాంగ్రెస్ ప్రతినిధిగా యెన్నుకొని, పశ్చిమజిల్లావారు ఆదరింపగలిగేరు.

డాక్టరు అచ్చమాంబ అధ్యక్షురాలు. ఆంధ్ర చరిత్ర కారుడగు లక్ష్మణరాయని ముద్దుబిడ్డ. లండనులో వున్నత వైద్య పరీక్షను ప్యాసై వచ్చిన ప్రజ్ఞావతి. సహజ నిర్మల హృదయంతో, స్వాభావికమైన స్వచ్ఛతెనుగులో అట్టహాసాలు లేని సరళ సుందర శైలిలో సంభాషణ పక్కీని గంటకుపైగా వుపన్యసించింది. వరదాపద్ధతిని నిరశించింది. అజ్ఞానమును ఖండించింది. బాల్య వివాహాలు పనికిరావంది. అతివల ఆరోగ్యం దురాచారాలవల్ల నశించిపోతూందని విలపించింది డాక్టరు అచ్చమాంబ. కాంగ్రెసులో పని చేస్తూన్న పురుషులుకూడా తమ స్త్రీలకు స్వాతంత్ర్య మివ్వటలేదని ఆక్షేపించింది. స్వాతంత్ర్యం, సామ్యవాదాన్నిగూర్చి చర్చించింది. స్త్రీలకు ముక్తి నిచ్చేది సామ్యవాదమని సూటిగా బల్కింది. 11 యేళ్ళనుంచి పనిచేయుచున్న అఖిల భారత మహిళాసంఘము ఉద్యోగస్థుల భార్యల హస్తగతమై యెదుగు బొదుగులేక యున్నదని విమర్శించింది. పురుషులతోపాటు స్త్రీలు సరిసమానముగా అన్నిరంగాలలోనూ పాల్గొనవలెనని హెచ్చరించింది.

విద్య, వివాహ స్వాతంత్ర్యము, ఆంధ్రరాష్ట్రము భారతస్వాతంత్ర్యము మున్నగు విషయములగూర్చి తీర్మానాలు గావింపబడెను.

వేలకొలది పురుషులుకూడా సభలోనుండుట కవకాశ మివ్వబడెను. అన్నపూర్ణయ్యగారు అతివలకోరికపై అరగంటసేపు స్త్రీలకర్తవ్యమునుగూర్చి, ఉపన్యసించిరి. సోవియటు రష్యాలో స్త్రీల ఉచ్ఛస్థితిని వర్ణించిరి. సామ్యవాదమే స్త్రీలకు విముక్తి నిచ్చునని ఉపదేశమిచ్చిరి.

అంతట ఒక అరగంటసేపు కుస్తీప్రదర్శనాలు జరిగినాయి. వస్తాదు వెంకట్రాజుగారు, మరిద్దరు మల్లులు కుస్తీ పట్టిరి. వేలకొలది ప్రజలు చూచి ఆనందించిరి.

5 గంటలకు రాజకీయ మహాసభ తిరిగి ప్రారంభమైనది. అనేక తీర్మాలు అంగీకరింపబడ్డాయి. ఫెడరేషనును ధ్వంసం చెయ్యాలన్నారు. అవసరమైతే మంత్రిపదవులకు రాజీనామాపెట్టి ప్రత్యక్ష ప్రజాపోరాటాన్ని సాగించమన్నారు. బాట్లీవాలా నిర్బంధము అక్రమమన్నారు. వెంటనే విడుదల కోరేరు. దేశసేవకులపై సి. ఐ. డీలను నిఘా వుంచుటను నిరసించారు. ఋణనివారణచట్టం నీరుకారిపోయిందన్నారు. రైతు, కూలీల కోర్కెల కనుగుణ్యంగా కొత్త ఋణనివారణచట్టాన్ని కోరేరు. ఆంధ్రరాష్ట్రంకోసం ఆందోళన చెయ్యాలన్నారు. యుద్ధాన్ని అరికట్టాలన్నారు. వస్తే ఆతరుణాన్ని స్వాతంత్ర్యంకోసం వినియోగించాలన్నారు. శస్త్రకాలపై నిషేధం పీకిపారెయ్యమన్నారు. కమ్యునిష్టుపార్టీపై నిషేధం తొలగించాలన్నారు. రామదాసుపంతులుగారి రైతుసంఘం బూటకమన్నారు. కిసాను నాయకులపై బీహారులో కాంగ్రెసు నాయకులు చూపిన నిరసనభావాన్ని ఖండించారు.

దాదాపుగా అన్ని తీర్మానాలు ఏకగ్రీవముగానే ఆమోదింపబడ్డాయి. కామ్రేడ్సు సత్యం, రామం, చలపతి, శ్రీయుత పోడూరి పేర్రాజు, కల్దింది గంగరాజుగార్లు వగైరాలు చర్చలలో పాల్గొన్నారు. అధ్యక్షుని ఆఖరి వాక్యాలతో సభ ముగిసింది. ఆహ్వానసంఘంవారి యేర్పాట్లను అన్నపూర్ణయ్యగారు ప్రశంసించారు. స్త్రీల సభ అంతజయప్రదంగా సాగినందుకు మెచ్చుకొన్నారు. అల్లూరి సీతారామరాజుప్రాంతంలో అల్లూరి సత్యం అధ్వర్యాన్ని వరించిన జిల్లాకు రాజకీయ సభాధ్యక్షగౌరవం తనకిచ్చినందుకు వందనా లర్పించారు.

"కుర్రకుంకల" ప్రజ్ఞ

"వీళ్ళమొహం! కుర్రకుంకలు వీరు చేసేదేమిటి?" అని అలక్ష్యముగానున్న షాహుకార్లు సభను చూచి హడిలిపోయారు. పాతికేళ్లైన నిండని యువకుడు అల్లూరి సత్యంయొక్క ప్రతిభ సభలలో అడుగడుగునా కన్పడింది.

వెనుక బందరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ సంగతి స్ఫురణ కొచ్చింది. నేడు ఆంధ్రదేశానికి అధ్యక్షుడైయున్న డాక్టరు పట్టాభికి బందరునుండి రాష్ట్రకాంగ్రెసుకు మెంబరుగా రాగలిగే భాగ్యం లేకపోయిన రోజులవి. పట్టాభి సహాయం లేనిదే యీ కుర్రకుంక లేమి చేయగలరని అన్నారు అప్పుడు. కాని 'కుర్రకుంకలు' జయప్రదంగా జరిపేశారు బందరుసభను. కృష్ణాపత్రిక "కాకిగోలకు" కంగారుపడలే దెవ్వరునూ. అల్లే యిప్పుడు మన సహాయంలేనిదే యీ "కుర్రకుంక" లేమి చేయగలరు చూద్దాం! అని విర్రవీగినవారికి వెర్రియెత్తింది.

ఆహ్వానసంఘాధ్యక్షులు ఆయనసోదరుడు వస్తాదు వెంకట్రాజుగారు, చేకూరి అచ్చుతరామరాజు, భూపతిరాజు లక్ష్మీనర్సరాజు, రామం, బంగారు, వగైరాల శ్రమ సార్థకమైనది. వెంకమ్మగారి దీక్ష ఫలించింది. విప్లవోత్సాహము వెల్లివిరిసిపోయింది లంకలకోడేరులో. విప్లవం వర్ధిల్లుగాక!

జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

అతివాదుల నణిచే ప్రయత్నం.

హరిపుర కాంగ్రెసు అయిపోయిన పిదప జరుగుతాయని అందరు అనుకుంటూ వుంటే, ఆ కాంగ్రెసు జరుగుతూన్నప్పుడే ఈ ఎన్నికల జరపడం కాంగ్రెసుకు వెళ్ళేవారిని వెళ్ళనీయక ఆపడం కాక మరేమిటి? ఇది చాల అన్యాయం.

గత సం॥రం॥ రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు జిల్లా కాంగ్రెసు సభ్యులు కావడంచే జిల్లా కాంగ్రెసులో బాధ్యత గల స్థానాలకు ఎన్నుకోబడ్డారు. కొత్త జిల్లా కాంగ్రెసు కమిటీ ఎన్నికలు రాకపూర్వమే రాష్ట్రపు ఎన్నికలు జరిగిపోయాయి. అందులో ఓడిపోయినవారు జిల్లాలలో తమ సభ్యత్వము గోల్పోతారని బ్రహ్మయ్యగారు హుకుం ఫర్మాయించారు. గత సం॥రంలో రాష్ట్ర కమిటీకి ఎన్నుకోబడినవారు జిల్లా కమిటీకి కూడ తప్పక ఎన్నుకోబడేవారే. కాని అవసరం లేదు గాన తిరిగి జిల్లా ఎన్నికలకు నిలబడలేదు. అట్టిచో కొత్త కమిటీ ఎన్నికలు వచ్చేవరకు పాత కమిటీలు సాగుతూ వుండడం న్యాయము. అతివాదులపై ధ్వజ మెత్తే రోజులలో న్యాయాన్యాయాలు విచారించేవారెవరు?

రాష్ట్ర కమిటీకి ఎన్నుకోబడిన పార్టీ సభ్యులందరు అతివాదు లందువా, వచ్చే సంవత్సరం ఇట్టి హుకుంకు గురి కాకుండా వుండడానికి జిల్లా కాంగ్రెసు కమిటీ ఎన్నికలకు తిరిగి పోటీ చేయవలసినదిగా హెచ్చరించుచున్నాను.

ప్రజా తంత్రములో క్రింది సంఘాలు తమకు సంబంధించిన పను లన్నిటిని చేసుకోడానికి హక్కుంటుంది. జిల్లా కాంగ్రెసు కమిటీ ఎన్నికలు, జిల్లా సంఘాలు, తాలూకా కమిటీ ఎన్నికలు తాలూకా సంఘాలు జరపాలి. కాని క్రింది సంఘాలను కేవలం తమ ఆజ్ఞలు పాలించే మొద్దుబొమ్మలుగా చేయాలనుకునే మన నాయకుల కిది ఏల పనికివస్తుంది? రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులను ఎన్నికలు జరపమని మరియొక హుకుము. దీనితో పశ్చిమ క్రిష్ణాలో మరుపిళ్ళచిట్టిగారు, తూర్పుక్రిష్ణాలో దుగ్గిరాల బలరామక్రిష్ణయ్యగారు పశ్చిమగోదావరిలో కొమ్మారెడ్డి ఆంజనేయులు గారు ఎలెక్షను ఆఫీసరు లయ్యారు.

మొట్టమొదటి ఇరువురు గత రాష్ట్ర ఎన్నికలలో జరిపిన యుదంతం పత్రికా పాఠకులకు తెలిసినదే. వీరు న్యాయముగా ,నిష్పక్షపాతముగా ఎన్నికలు జరుపుతారని, వారి గ్రూపులోనివారైన కొమ్మారెడ్డి ఆంజనేయులు గారు వారిని అనుసరించరని ఏలా నమ్ముతారు? ముమ్మాటికి నమ్మరు. అయితే కాంగ్రెసు కమిటీ ఎన్నికలను బహిష్కరిస్తారా అతివాదులు? అదీ చేయరు. తిరిగి ఢీకొంటారు. వీరి అన్యాయపు బూటకపు ఎన్నికల విధానం తిరిగి మరియొక పర్యాయం ప్రజలకు చాటుతారు. ఇట్టి వీరి ఆటలు యధేచ్ఛగా సాగుతూవెళ్ళితే కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్య పోరాటము బలహీన మౌతుందని ప్రజలందరూ ముఖ్యంగా కాంగ్రెసు సభ్యులంతా గుర్తిస్తారని, గుర్తించేటట్లు ఆందోళన పార్టీ సభ్యులు, కాంగ్రెసులోని అతివాదులు చేస్తారని కోరుతున్నాను.

పుచ్చలపల్లి సుందరయ్య

హరిపుర కాంగ్రెస్‌కు తీర్మానాలు

అలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడును, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శియునగు పుచ్చలపల్లి సుందరయ్యగా రీతీర్మానాలను,హరిపురములో జరుగనున్న అలిండియా కాంగ్రెస్ కమిటీకి పంపారు.

1. హింస యొనర్చిరని శిక్షింప బడినవారైనను, రాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయవలెనని రాష్ట్రములలోని కాంగ్రెస్ మంత్రివర్గము వారిని ఈ కమిటి డైరక్టు చేయుచున్నది. ఈ సందర్భంలో మద్రాసు బాంబుకేసు ఖైదీలును, ఊటీ బాంకు కేసు ఖైదీలును కూడ రాజకీయ ఖైదీలేనని ఈ కమిటి తెల్పుచున్నది. గవర్నరుల ఒత్తిడి వలన రాజయకీ ఖైదీల విడుదల చేయుట అసంభవమని తెలిసినపుడు ఈ విషయమును గూర్చి పత్రికలలో మంత్రులు ప్రకటించవలెనని ఈ కమిటీ కోరుచున్నది.

2. తూర్పు కృష్ణాజిల్లాలోను, బెజవాడ నగరములోను, హరిపుర కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలలో ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శియు, అధ్యక్షులు చేసిన అధికార దుర్వినియోగమును గూర్చియు, ఆరెండుచోట్లను ఎన్నికోద్యోగులు అవలంబించిన అక్రమ పద్ధతుల గురించి విచారించుటకు, మద్రాసు రాజధానిలోనివారు కానట్టి ఒక నిష్పక్షపాత వ్యక్తిని, పంపుటకు వర్కింగు కమిటీని ఈ కమిటీ కోరుచున్నది.

★ జర్మనీ సైనికాధికారుల మార్పు

★ యుద్ధపు వరుగులు.

నేటి ప్రపంచం

★ స్పానిష్ యుద్ధం

★ చీనా జపాన్ యుద్ధం

జర్మనీ సైనికాధికారుల మార్పు

జనరల్ వాన్-బ్లాంబర్గు ఇదివరకు యుద్ధమంత్రి, సైనికాధిపతి కూడాను. ఈయన ఈమధ్యనే పెండ్లి చేసికొన్నాడు. ఆపెండ్లికూతురు 'తక్కువజాతి' దట. ఇకనేం. నాజీపత్రికలు గగ్గోలు పెట్టినాయి. 'ఆర్యగౌరవం' అంతరించిపోతుందని. నాజీప్రతిష్ఠ నాశనమైపోతుందని.

బ్లాంబర్గును ఊడబెరికారు. అంతటితో ఆగకుండా మొత్తం అధికారవర్గాన్నే మారివేశారు. ఈమార్పులతో యుద్ధమంత్రిగారి 'సుప్రీమ్ కమాండ్ ఆఫ్‌ది ఆరమ్డ్ ఫోర్సెస్'ను కూడా పూర్తిగా హిట్లర్‌చేతిలో పెట్టారు. గోరింగ్ ఫీల్డుమార్షల్ అయాడు. ఇంకా ఏడుగురు 'హైజనరల్సు' ఫిబ్రవరి 28 వ తేదీకి తమ పదవికి స్వస్తి చెపుతారు. ఇదివరలో ఇంగ్లండు రాయబారి న్యూరత్ 'రహస్యకేబినెటుకౌన్సిల్'కు అధ్యక్షుడౌతాడు. ఈకమిటీ హిట్లరుకు, రాజకీయ విదేశ సమస్యలపైన సలహా ఇస్తుంటుంది. ఈకౌన్సిల్‌లో 'రిబ్బన్‌ట్రాఫ్' ఉంటాడు. 'సుప్రీమ్ కమాండ్'కు అధ్యక్షుడయిన జనరల్ కీటిల్‌కూడ ఉంటాడు. ఇంకా గోరింగ్, గోబిల్స్ ప్రభృతులు తప్పక. గదా-బ్లాంబర్గ్‌కు వివాహంవల్ల ఉద్యోగంఊడితే ఇంకో జనరల్-వాన్-ఫ్రిట్స్‌కు 'అనారోగ్యం' వల్ల ఉద్యోగం ఊడింది. ఆయన రాజీనామా ఇచ్చాడు. ఆస్థానంలో ఎన్నుకోబడిన బ్రౌస్కిచ్‌కూడా హిట్లర్‌గారి సలహా సంఘంలో ఉన్నారు. ఇంక లండన్, వియన్నా, రోమ్, టోకియోలనుండి విదేశ రాయబారులగా నియమింపబడినవారినిపిలుస్తారు. క్రొత్తవారిని నియమిస్తారు. ఇలాగే ఎన్నోమార్పులు.

ఈమార్పులకు ఇటలీ సానుభూతి చూపింది. ఆస్ట్రియా అమర్దా చెందుతున్నాది. నాజీపార్టీ చెప్పడం 'ముసలివాళ్ళని తీసి పడుచువాళ్ళని నియమించుతున్నాం' అని.

ఈముసలి వాళ్ళెవళ్ళు? వీళ్ల పూర్వపు కైజర్-రాజరికం మొదలైన వాసనగల వాళ్ళు. మళ్ళా ఎలాగైనా కైజర్‌వస్తే బాగుంటుంది అను అపుడపుడు తలిచే వాళ్ళు. అలాంటివాళ్ళని తొలగించి కొత్త యువకుల్ని- పూర్తిగా నాజీపక్షాన్ని అంటే ధనికుల నియంతృత్వాన్ని కొనసాగించాలనే వారిని నియమించారు. హిట్లర్ శతృవులికూరిరంగా అణిచేవాడే. ఈ 'ముసలిబుద్ధి' గల వాళ్ళని ఎందుకుంచాడు ఇన్నాళ్లు? అని ప్రశ్నరావచ్చు. దానికి కారణం లేకపోలేదు.

జర్మనీ యుద్ధంలో ప్రసిద్ధిపొందిన జనరల్ ఎరిచ్ వాన్ లూడెన్‌డర్ఫ్ అనే సైనికాధిపతి ఉన్నాడు. ఈయనకు కూడా 'రాజుల' వ్యామోహంఉంది. కాని ఎలాగో హిట్లర్‌తో చేయిగలిపాడు. హిట్లర్‌కు ఇతనంటే [illegible] భయం వల్ల భక్తికూడా. ఇతను తిరగబడితే నియంతృత్వానికే అపాయం రావచ్చు. అందుకని ఈ 'రాజులపై వ్యామోహం' గల సైనికాధిపతులను ఉండనిచ్చాడు. లూడెన్‌డెరఫ్ చావడంతో ఆభయంకాస్తా తీరింది. నెమ్మదిగా ఆలోచనలు వేస్తున్నాడు. సమయం వచ్చింది. పూర్తిగా మరమ్మతు చేసాడు. సోషలిష్టు కమ్యునిస్టుల అణచడంవల్ల జర్మనీలో కార్మిక రాజ్యము స్థాపించకుండాను, ఈమరమ్మతువల్ల, రాజరికం మళ్ళా జర్మనీలో అడుగు బెట్టకుండాను జర్మనీ పెట్టుబడిదారుల ప్రయత్నాలు ఫలించినయి. ఇలాంటి సమయంలో- కైజర్ తన అంతిమ దినాలు-మాతృభూమిలో గడుపుకోడాని అనుమతి నిచ్చారు. కోరలుపీకినపాముతో ఆడుకొన్నా నష్టం ఏమిటి?

యుద్ధపు వరుగులు.

మధ్యధరా సముద్రంలో తుపాను చెలరేగింది. అంతే ప్రకృతి ప్రభావం వల్లగాదు. రాచకీయంగా. ఈమధ్యనే సెప్టెంబరులో 'నయాన్' ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడిక జరిగిన తర్వాత బ్రిటిషువారి 'ఎండిమియన్' నౌకను ఎవరో ముంచివేశారు.

మళ్లా బార్సిలోనాకు ఇరవై మైళ్ళ దూరంలో 'అల్కిరా' అనే నౌకపైన బాంబులు వేయబడినయి. అది బ్రిటిష్ వారి దని కన్పడేందుకు స్పష్టంగా యూనియన్ జాక్ ఎగురుతూనే ఉన్నది. ఇంటర్నేషనల్ కంట్రోల్ ఫ్లాగ్ కూడా ఉన్నది. అయినా ఫ్రాంకో విమానాలు బాంబులు వేసినయి. దీనితో బ్రిటన్‌కు కంగారెత్తింది. ఇంకా నౌకాదళాన్ని వృద్ధిచేస్తామని తలచింది. ఈడెన్ గారు, ఫ్రెంచి, ఇటలీ రాయబారులతో గట్టి ప్రయత్నాలు జరుపుతారట. మధ్యధరా సముద్రపు దొంగనౌకల్ని అణపడానికి. అయితే ఈ దొంగ లెవరు?

నయాన్ ఎగ్రిమెంటు ప్రకారం బాగా కట్టు దిట్టాలు చేయాలంటే. బ్రిటన్‌తోపాటు ఫ్రాన్సు ఔనన్నది. ఇటలీ నిజమే కట్టు దిట్టాలు చేయాలన్నది. ఫ్రాంసు అపుడే స్పైను అవతల మార్సిలేస్ 25 మైళ్ళ దూరాన ఏవైనా సబ్‌మెరిన్‌లు కనపడితే నాశనం చేయడానికి ఆజ్ఞాపించింది.

ఈ సముద్ర దొంగతనాలు పడవలు ముంచడం ఎవరో ఈ 'అల్కిరా'ను ముంచడం వల్ల తేలింది. అయినా ఇటలీ తాను ఫ్రాంకోకు సబ్‌మెరిన్లు సప్లై చేయలేదని, 40 వేల సైనికుల్ని పంపవలచినది కూడా అబద్ధమేనని చెప్పింది. అయితే ఇక దొంగ లెవరు.

నయాన్ ఒడంబడిక ప్రకారం మధ్యధరాసముద్ర రక్షణార్థం బ్రిటన్, ఫ్రాంసు, ఇటలీ, కాస్త టర్కీ యుద్ధనౌకలు ఉంచుకోవచ్చు. కాని స్పైన్‌ప్రభుత్వం మాత్రం వీలు లేదు. అందువల్ల వీ రందరినీ ఎదిరించే సముద్ర దొంగలు ఎవరున్నారు. ఇటలీ సానుభూతి ఉన్న ఫ్రాంకో అయినా కావాలి, లేకపోతే ఇటలీ అయినా కావాలి. అయినా "ఇంటి దొంగను ఈశ్వరుడే పట్టుకోలేరు" అని అన్నారు పెద్దలు. ఈ కాపలా కాచే పెద్దలలోనే దొంగలుంటే రక్షణ ఎక్కడిది....

ఈసంగతి అన్ని దేశాలకీ తెలుసు. అందుకే నౌకా నిర్మాణానికి వరుగులు సాగినయి.

1936 లండన్ ఒడంబడికను ఉల్లంఘించి జపాన్ రహస్యంగా పెద్దఓడలను తయారు చేస్తున్నదని, ఇటలీ కూడ చేస్తున్నదని అమెరికా 35,000 టన్నుల నౌకలచేయడానికి ఆజ్ఞాపించింది.

ఇదిచూచి ఫ్రాన్సుకూ గంగురులెత్తినవి. ఇదివరకే 26 వేల టన్నులవి రెండు పూర్తిచేసింది. ఇపుడు 35 వేల టన్నులవి రెండు చేయాలని ఆజ్ఞాపించింది. మళ్ళా ఈనాడు అమెరికా, జపాన్‌కు ఒక సందేశం పంపింది. జపాన్ లండన్ ఒడంబడికను ఉల్లంఘించుతున్నదని తెల్పింది లండన్ ఒడంబడిక ప్రకారం1943 లోగా యుద్ధనౌకలు ఒక నిర్ణీత ప్రమాణాన్ని మించరాదు. కాని దీన్ని జపాన్ ధిక్కరించిందట. అమెరికాతోపాటు బ్రిటన్, ఫ్రాంసులు కూడ ఒక 'నోట్' పంపించారు.

అమెరికాకు తగిన సమాధానంరాకపోతే ఇదివరలాగా 35 వేల టన్నులతో ఊరుకోక 43 వేల టన్నులు నౌకలు-నిర్మించడానికి ఇదివరకే ప్లానులు వేసిందట.

జపాన్‌మాత్రం ఇకమీద రహస్యంగా తన నిర్మాణాన్ని కొనసాగించాలని నిశ్చయించిందట.

స్పానిష్ యుద్ధం

నాన్-ఇంటర్వెన్షన్ అంటూనే ఇటలీ విద్రోహులకు రెండు సబ్‌మెరిన్స్‌ను, 4 డిస్ట్రాయర్సును పంపుతున్నాడని లండన్‌లోని స్పైన్‌రాయబారి తెలిపాడు. కాని ఇటలీ అబద్ధమంటూ తెలియజేసింది.

బార్సిలోనాకు 40 మైళ్ళ దూరంలో ప్రభుత్వ కార్య వర్గం సమావేశమయింది. ప్రభుత్వంలో విశ్వాసం చూపింది. ప్రధానమంత్రి, నెగ్రిన్,ప్రభుత్వం విజయమొందే దాక యుద్ధం చేస్తామని రాజీ అనేది తలపెట్టమని మళ్ళా ఒకసారి ప్రకటించాడు.

అనవసరంగా బాంబులతో పౌరులను చిత్రవధ చేయడం ఎందుకు? మానివేయండంటూ బ్రిటిష్ ఫ్రెంచి ప్రభుత్వాలు విజ్ఞప్తి చేసినయి. స్పానిష్ ప్రభుత్వం విద్రోహులు మానితే తాము మానుతామని ప్రకటించింది. ఈ విజ్ఞప్తిని బెల్జియం సమర్థించింది. ప్రభుత్వం పెద్ద బాంబుల వేయడం మానివేయడానికి నిశ్చయించింది కూడా.

స్పైన్‌ప్రభుత్వానికి ఆహారం తీసుకొనివెళ్ళుతున్న అమెరికా లారీలపై విద్రోహులు బాంబులు వేశారు. 9 గురు చనిపోయారు. 50 మందికి గాయాలు తగిలినయి. మళ్ళా బ్రిటను నౌకలపై గూడ బాంబులు వేశాయి. దీనికి 'గట్టిగా' అసమ్మతి చూపుతూ బ్రిటను ఫ్రాంకోకు వ్రాసింది. టెరూల్‌లో ఫ్రాంకోకు కొంత విజయం గల్గింది. ప్రభుత్వానికి విపరీత నష్టం జరిగింది. 2000 మంది చనిపోయారు. చాలామంది పట్టుబడ్డారు. కొన్ని గ్రామాలు ప్రభుత్వానికి కొన్ని విద్రోహులకు వశమయినయి. అయితే టెరూల్ నగరం మాత్రం ఇంకా ప్రభుత్వం చేతిలోనే ఉన్నది. స్పేనిష్ ప్రజల విసుగులేని పోరాటానికి—ధైర్యానికి....

చైనాజపాను యుద్ధం

దీన్నిగురించి చెప్పవలసినవి చాలా ఉన్నాయి. కాని స్థలం నిండిపోయింది. మార్సిలెస్‌లో ఫ్రెంచి కార్మికుల సమ్మెవల్ల యుద్ధానికి పనికివచ్చే పదార్థాలు తీసుకవెళ్ళకుండా జపాన్ ఓడ ఖాళీగా తిరిగి వెళ్ళింది. ఇలా ప్రపంచ కార్మికులంతా సమ్మెచేస్తే యుద్ధాలు ఒక్కదెబ్బన ఆగిపోవూ....

విజ్ఞప్తి

జిల్లాకాంగ్రెస్ ఎన్నికలు ఇపుడు జరగరాదంటూ మేము వ్యాఖ్యానం చేశాము. ఇది అచ్చుపడినపిమ్మట ఎన్నికలు ఆపినామన్న పట్టాభిగారి తంతివార్త చదివినాము. ఆపినందులకు సంతోషం. కాని పట్టాభిగారు గమనించాలసిన విషయాలు ఇంకా ఉన్నవి.

సంపాదకుడు.

ప్రజాస్వామ్యమా? నిరంకుశత్వమా?

(5 వ పేజీ తరువాయి.)

జయముపొందిన ప్రజాసామాన్య పక్షములో సామ్యవాదులు 85 గురు కమ్యూనిస్టులు 14 గురు. ప్రజాసామాన్య పక్షము, అధికారములోకి రాగానే, 30,000 రాజకీయ ఖైదీలను విడుదలచేసిరి.

ఫిబ్రవరి 20వ తేదీ మంత్రివర్గం మొదటి సమావేశంజరిగింది. అందులో, ఎన్నికల ప్రణాళికను వెంటనే అమలు పరచుటకు నిర్ణయం చేయబడెను. ప్రజలందరు స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు లభించినవని, నిజమైన ప్రజాస్వామికము స్థాపించబడినది అని సంతోషించారు.

మార్చి 16వ తేదీని, ఫాసిస్టు సంఘాల నన్నిటిని అక్రమసంఘాలని ప్రకటించబడెను. దేశములోని ఫాసిస్టుల నందరిని అరెస్టుచేయ మొదలుపెట్టింది గవర్నమెంటు. పార్లమెంటులోని రాచరికవాదులు దీనిని నిరసించడం ప్రారంభించారు.

ఎన్నికలవల్ల అధికారములోనికి వచ్చిన గవర్నమెంటు ప్రజాసామాన్యపు గవర్నమెంటేగాని, సోషలిస్టు లేక కమ్యూనిస్టు గవర్నమెంటు కాదని జయం పొందిన అభ్యర్థుల సంఖ్య వల్ల స్పష్ట మగుచున్నది.

ఏప్రియల్ రెండవ వారములో రష్యానుంచి, అనేక మంది కమ్యూనిష్టులు తిరిగి స్పెయిన్‌కు వచ్చారు. గవర్నమెంటు తరపున వారికి గొప్ప ఆహ్వాన మివ్వబడెను. ప్రజ లందరు (కాథలిక్ మతాభిమాను లను కొనబడే స్త్రీలు గూడ!) ఎర్రజెండాలతో పెద్ద ఊరేగింపులు జరిపారు.

మే 10 వ తేదీన అజానా స్పెయిన్ రాజ్యాంగమునకు ప్రెసిడెంటుగా ఎన్నుకొనబడెను.

బాడ్జాద్ రాజధానిలో 60,000 వ్యవసాయపు కూలీలు, కమ్యూనిష్టుల నాయకత్వం క్రింద, పెద్ద ఊరేగింపులు జరిపారు. వారు పనిచేస్తూ ఉన్న భూములన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా స్పెయిన్‌లో అనేక ప్రాంతాలలో ప్రజా సామాన్యంలో నూతన ఉత్సాహం ప్రదర్శింప బడెను.

ఈ పరిస్థితు లన్ని భూస్వాములకు, ధనిక వర్గమునకు భయం కల్గించినవి. చర్చిలను, తగులబెట్టుట, వాటిలో ధనమును స్వాధీనపర్చుకొనుట మొదలగు చర్యలు కాథలిక్ చర్చికి ఆందోళన కల్గించినవి.

మే 19 వ తేదీన, ఎన్నికల ప్రణాళికను అమలు పరచుటకే గవర్నమెంటు ప్రధాన కార్య క్రమమని తిరిగి ప్రకటించబడెను. ముఖ్యమైన రెండు సమస్యలు, నిరుద్యోగము, వ్యవసాయ పద్ధతి....ఈ రెంటిని ఎదుర్కొనుటకు గవర్నమెంటు పనిచేయసాగెను. ప్రజాస్వామిక వ్యతిరేకులగు విద్రోహులను అణచివేయుటకు గూడ గవర్నమెంటు పూనుకొనెను.

మే మూడవ వారంలో సైన్యాధిపతులు కొందరు గవర్నమెంటు ఆర్డర్లను ధిక్కరించిరి. వెంటనే వీరు బంధించబడిరి.

ప్రజాసామాన్య వ్యతిరేకపక్షంలో ఇంకా ఐకమత్యం ఏర్పడలేదు. కాని అతివాదపక్షాలన్ని ఒక కార్యక్రమం మీద ఐకమత్యం ఏర్పరచుకొన్నాయి. అతివాద నాయకత్వం క్రింద, పల్లెటూర్లలోని పేదరైతుల కూలీలకు, పట్టణములో దరిద్రంతో క్రుంగిపోవుచున్న కార్మికులకు గూడ ఐకమత్యం చేకూరెను.

స్పెయిన్ అతివాద పక్షాలలో మెంబర్ల సంఖ్య:—

అరాజకవాదులు	1,500,000
కమ్యూనిష్టులు	102,000
సోషలిష్టులు	60,000
కార్మికపక్షం	2,000,000

అతివాద పక్షా లన్నిటిలో మంచి శిక్షణ, చక్కటి నిర్మాణము గలిగినది కమ్యూనిష్టు పార్టీ.

ప్రజాసామాన్య వ్యతిరేకులగు, విద్రోహులును అగు నిరంకుశ పక్షముల నణచివేయుటకు ఒక పెద్ద విప్లవ పోరాటం తప్పదని అందరికి అర్థమయినది.

జూను నెలలో మాడ్రిడ్ నగరములో, ఫాసిస్టు కుట్రలు బయలుదేరినయి.

దేశములో ఎక్కడ చూచినా సమ్మెలు, దౌర్జన్యం, అరాజకం! జులై నెలలో ఫాసిస్టులు, గవర్నమెంటును కూలద్రోయుటకు బహిరంగముగా దేశం అంతా తిరుగుబాట్లు, ఖూనీలు, దౌర్జన్యం సాగించారు. జులై 12 వ తేదీన గవర్నమెంటు పోలీసు అధికారి యగు జోన్ కాస్టిల్లోను ఫాసిస్టులు ఖూనీ చేశారు. దీనితో గవర్నమెంటు గూడా దేశ రక్షణ కొరకు, విద్రోహుల నణచివేయుటకు, ఫాసిస్టు ననేకులను అరెస్టు చేసిరి. ఫాసిస్టుల దౌర్జన్యం కొన్నిరోజులలోనే యుద్ధ రూపం దాల్చింది. జులై 17 వ తేదీనుంచి ప్రస్తుత స్పెయిన్ పోరాటం, ప్రారంభమయింది.

గీతావళి

ఉద్బోధ

నెత్తిన గొడ్డే
పెత్తం దార్లకు
చిత్తం చిత్తం
చెల్లించాలా?

కూటికి లేదూ
గుడ్డకు లేదూ
చెమటకు మాత్రం
చెమటకు మాత్రం
మీ దృఢ గాత్రం

సుత్తుల్లారా
కొడవల్లారా
మీరే ఏకం
అయినారంటే

గడగడ లాడీ
తడబడ బడుతూ
నిలబడదా జగతి
అడుగు జాడలలో
నిలబడదా జగతి

దాత్ర ధారలో
ధాన్యపు రాశీ
సుత్తి మ్రోతలో
ఉత్తమ భాగ్యం

అహో విచిత్రం
అహో విచిత్రం
అనంత శక్తీ

అఖండ దీప్తి
అగాధ భక్తి
మీలో ఉందోయ్.

అ మాచితుల హనుమచ్ఛాస్త్రి

విప్లవ గీతము

విప్లవము వర్ధిల్లు గాక! జగతి
లోపల శాంతి యేర్పడేదాక

1. విప్లవము కావాలి విప్లవము రావాలి
విప్లవ జ్వాలలలో విశ్వమే నిండాలి ॥వి॥
2. సామ్రాజ్య వాదంబు సమసి పోయేదాక,
ధనిక వాదంబింక దగ్ధమయ్యే దాక ॥వి॥
3. చెమటూడ్చి పనిచేయు శ్రమజీవు లేకమై
శ్రామికుల రాజ్యంబు స్థాపించు కొనుదాక ॥వి॥
4. శ్రామికుల దోచుకొని సుఖియించు సోమరుల్
విశ్వమున లేకుండ యస్తమించేదాక ॥వి॥
5. వర్గభేదాల్ పోయి వుత్పత్తి సాధనాల్
వ్యక్తి పరము గాక సంఘ పరమౌదాక ॥వి॥
6. ఘోర దారిద్ర్యంబు కరవులుకష్టాలు
యుద్ధాలు యివియన్ని యంతమొందేదాక ॥వి॥
7. జాతి మత భేదాలు సమసి లోకంబంత
యేకమగు మానవుల లోక మయ్యేదాక ॥వి॥
8. స్వాతంత్ర్య వాయువుల్ జగతి యంతట నిండి
శాంతి సౌఖ్యములతో జనులుండునందాక ॥వి॥

పి. లోకనాథం

అసహాయోద్యమమున డిస్మిసు కాబడిన ప్రభుత్వోద్యోగులు.

మద్రాసు మంత్రులకు మనవి

వి. గోపాలకృష్ణమూర్తి

వివిధరాష్ట్రములలోను కాంగ్రెసువాదులు మంత్రిపదవులను స్వీకరించినప్పుడు అసహాయోద్యమములోను, సత్యాగ్రహోద్యమములోను బాధితులైన వారందరు తమ కష్టములన్నియు యీడేరునని ఆసించి యుండిరి. తదనుగుణముగనే కాంగ్రెసు మంత్రులు ప్రజాందోళన పరముసన్న ముఖ్య విషయముల పరిష్కారమునకు గడంగుచు రాజకీయ ఖైదీలను విడుదల చేసి, ధరావతులు కోల్పోయిన పత్రికలకు తిరిగి సొమ్ము వాపసు చేసి యింకను ప్రజానుకూలమైనట్టి అనేక కార్యము లొనర్చు చున్నారు.

ఈ పద్ధతి ప్రకారమే సహాయ నిరాకరణ సత్యాగ్రహోద్యమములో ఉద్యోగములు కోల్పోయిన వారందరకు తిరిగి వారి యుద్యోగములను వారికి కాంగ్రెసు మంత్రు లిప్పించెదరని దలంపబడెను. పదవీ స్వీకరణానంతరము కాంగ్రెసు అస్సెంబ్లీ సభ్యులు పదవులను కోల్పోయిన గ్రామోద్యోగీయుల యొక్కయు, యితర ప్రభుత్వోద్యోగీయుల యొక్కయు వివరములు కావలెనని ప్రకటించియుండిరి. ప్రస్తుతము భర్తరపు చేయబడిన గ్రామ మునసబు కరణములయొక్క యుద్యోగములను తిరిగి యిచ్చుటకు ప్రభుత్వమువారు ఆర్డరులు జారీ చేయించినట్లు తెలియుచున్నది. కాని యుద్యోగములు కోల్పోయిన ప్రభుత్వ సేవకులను గురించి యెవరును ఆలోచించుచున్నట్లు కాన్పించదు. కాంగ్రెసు ఆదేశానుసారముగ ఉద్యోగములకు రాజీనామాల నిచ్చి భర్తరపు చేయబడినట్టివారు అనేక కష్టనిష్ఠురములకులోనై కాలముగడపుచున్నారు. వారి జీవితములు చాల దుర్భరములుగా నున్నవి. వారికి కుటుంబపోషణ దుస్తరమగుచున్నది. ఇట్టి వారందరకు తక్షణము వారియుద్యోగములు తిరిగి వారికిప్పించుట కాంగ్రెసువాదుల ధర్మమైయున్నది. ఇందువిషయమై తగినచర్య తీసికొనవలసినదిగా ఎస్సెంబ్లీ సభ్యులు ప్రభుత్వమువారికి ఒత్తిడి కలుగజేయవలసియున్నది. ఈవిధముగ రాజకీయ బాధితులకు ఉపకారము చేయుటవలన కాంగ్రెసుప్రతిష్ఠ అనేక మడుంగులు యినుమడింప జేయుటయేగాక దేశమాత పిలుపునమసరించి స్వాతంత్రోద్యమములో పాల్గొని నష్టపడిన వారందరకు తిరుగ అవకాశము లభించినప్పుడు తిరుగ రక్షణ పొందగలమను నమ్మకము మేర్పడగలదు.

ఉద్యోగములు కోల్పోయినట్టి వారికి తిరిగి యుద్యోగముల నిచ్చు సమస్య మిగుల ప్రాముఖ్యమైనదిగా యెంచబడి "గాంధి యిర్విన్" ఒడంబడికలో ఉదాహరింప బడినది. ఈ యొడంబడిక ననుసరించి 5-3-31 తేదీని ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించిన పత్రములో ఉద్యోగములు కోల్పోయి తిరిగి యుద్యోగము లిమ్మని దరఖాస్తు చేసినవారి విషయమున రాష్ట్రీయ ప్రభుత్వములు ఉదారమగు పద్ధతుల నవలంబించె దరని తెలుప బడియుండెను.

ఇట్టి ప్రాముఖ్య మగు విషయమును గూర్చి మద్రాసు ప్రభుత్వమువారు ఆలోచింప కుండుట శోచనీయముగా నున్నది. ఈవిషయమున అస్సెంబ్లీ సభ్యులైనను కాంగ్రెసు మంత్రులిట్టి ఉద్యోగీయుల విషయమున నవలంభింప బోవు విధానమేదో తెలిసికొనుటకు ప్రయత్నించవలసి యున్నది.

రాజకీయ బాధితులగు ప్రభుత్వో ద్యోగులకు వారి యుద్యోగములను తిరిగి వారి కిచ్చుట కెట్టి యభ్యంతరములు ఉండకూడదు. తక్షణమే అట్టి సదుపాయములు చేయుటకు వీలు లేనిచో సంయుక్త రాష్ట్రప్రభుత్వము వారివలె గ్రామపునర్నిర్మాణ ప్రణాళికను మద్రాసు ప్రభుత్వమువారు కూడ ఏర్పాటుచేసి బాధితులందరకు తరుణోపాయము కల్పింప గలరని ఆసించుచున్నాను.

వైరాగ్య కాంక్ష

(4 వ పేజీ తరువాయి)

నామీద తమరు కోపంచేస్తే బతకలేను. లెండి, ఆబుట్ట యిటులెండి!"

అంటూ సుబ్బావధానుల చేతులోనుంచి బుట్టతీసుకొని దాన్నిండా చక్కని నారింజకాయలుకోసి, తిరిగి దాన్ని సుబ్బావధాన్లకు యిచ్చాడు. ఈకర్మయోగి నారింజకాయలబుట్ట చేత్తోతీసుకొని, తనయింటివైపు బయల్దేరి వెళ్ళాడు. రామన్న కొడవలితీసుకుని గడ్డి కోసుకోవడానికి వెళ్ళాడు.

అనాటి సాయంకాలం సుబ్బావధాన్లు తిరిగి రామన్న పొలంలోకివచ్చి, వైరాగ్యంమీద రెండు గంటల సేపు ఉపన్యసించాడు.

రెండురోజులు గడిచాయి. మూడోరోజు సాయంత్రం సుబ్బావధాన్లు రామన్న దగ్గరకొచ్చి, "రామన్నా, నాగలి కొంచెం మరమ్మతులో ఉన్నదోయి! రేపు దాన్ని బాగుచేయించి యిస్తాను. పాపం యిబ్బంది పడుతున్నావు కాబోలు!" అన్నాడు.

రామన్న: "అబ్బే, లేదులెండి! తమ రెప్పుడిప్పించినా ఫరవాలేదులెండి! వచ్చే నెలలోమాత్రం చేను దున్నుకోవాలండి. కనుక, సావకాశంగానే యిప్పించండి."

సుబ్బావధాన్లు: "అయితే, రామన్నా! చిన్నపని ఒకటి ఉంది, నువ్వు చేసిపెట్టాలి!"

రామన్న: "చెప్పండి, బాబయ్యా! అనుమానిస్తారెందుకండీ?"

సుబ్బావధాన్లు: "రేపు శుక్రవారం, సంతరోజు. మా పొలంలో నాలుగు పనసపళ్ళు పండాయి. వాటిని తీసికెళ్ళి సంతలో అమ్మిపెట్టాలి. మా యిద్దరు పాలేళ్ళకీ పని చేతి నిండా ఉంది."

(ఇంకా వుంది)

తూర్పుకృష్ణాజిల్లా మహిళాసంఘ సమావేశము

30-1-38 తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు పామర్రులో వేములపల్లి రామతులశమ్మగారి గృహమందు వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా అంగీకరించబడినవి.

సభకు వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ కాట్రగడ్డ బసవ పూర్ణమ్మ, పోలవరపు సీతారావమ్మ, వేములపల్లి రామతులశమ్మ, కాట్రగడ్డ హనుమాయమ్మ, చెరుకూరు సౌభాగ్యమ్మ మొదలగు కార్యనిర్వాహక సభ్యురాండ్రు హాజరైరి.

(1) అఖిల భారతరైతు సంఘకార్యదర్శులును, అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సభ్యులునూ, నిత్యము పీడింపబడు రైతువర్గమునకు తనశక్తి నంతయూ అహర్నిశలు ధారపోయుత్యాగియు అయిన స్వామిసహజానంద సరస్వతిగారిపై దౌర్జన్యము పురికొల్పుచున్నాడను నేరమునోపి బీహారు రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు స్వామిజీపై చర్యతీసుకొనుట, కాంగ్రెస్ సభ్యులు రైతు సంఘములయందు పని చేయరాదనుట, అఖిలభారత మాస్ కాంటాక్టు తీర్మానము మొదలగు సూత్రములకే విరుద్ధమని యీ సంఘమువారు అభిప్రాయపడుచు స్వార్థదృష్టితో గాంధిమహాత్ముని అహింసా సత్యముల నడ్డుపెట్టుకొని ఇట్టి కార్యము లొనర్చు వారిని ఒకకంట కని పెట్టవలసినదిగా రాబోవు కాంగ్రెసు అధ్యక్షుడు బాబు సుభాస్ చంద్రబోసుగారిని యీ సంఘమువారు కోరుచున్నారు.

(2) 51 వ హరిపుర కాంగ్రెస్‌కు బాబు సుభాస్ చంద్రబోసుగారిని అధ్యక్షులుగా యెన్నుకున్నందుకు ఈ సభవారింతయో బోసుగారిని అభినందించుచున్నారు.

(3) జరిగిన హరిపుర కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలలో తూ॥కృష్ణాఅవలంబించిన వక్రపద్ధతి కాంగ్రెస్‌నీతి నియమాలకు విరుద్ధమని యీ సంఘమువా రభిప్రాయపడుచు అధికార కాంగ్రెసువాదుల కుటిల రాజనీతి ప్రయోగమును నిరశించుచున్నారు.

(4) ఈ జిల్లాకు కలిగియున్న హరిపురకాంగ్రెసు ప్రతినిధుల స్థానముల 21 లోను ఒక్కస్థానమయినగూడా స్త్రీలకు లేదుగావున ప్రాతినిధ్యమునొసంగిస్వాతంత్ర్యపోరాటమును ముందుకు తీసుకొనిపోవలసినదిగా కాంగ్రెసు నాయకులను ఈ సంఘమువారు హెచ్చరించుచున్నారు.

(5) బెజవాడలో గాంధిమహాత్ముని అనుచరులమని చెప్పుకొను కాంగ్రెస్‌వాదులు, దౌర్జన్యమొనర్చిన సందర్భం విచారణీయము. యికనైనను వెంటనే కాంగ్రెసు అధికారులు యిట్టి సందర్భములను విచారించి దౌర్జన్య మొనర్చినవారలను శిక్షించి కాంగ్రెస్ ప్రతిష్టను కాపాడవలెననియు యీ సంఘమువారు కోరుచున్నారు.

(6) గుడివాడ, తాడంకి మొదలగు గ్రామములలో విద్యార్థులు వారి వారి హక్కులకొరకు, సమ్మెలు చేసి సఫలత పొందినందులకు విద్యార్థుల కట్టుబాట్లను, ధైర్యమును ఈ సంఘమువారు మెచ్చుకొనుచున్నారు. యిందు స్త్రీ విద్యార్థినుల ధైర్యమును [illegible]ముగా కొనియాడుచున్నారు.

(7) కలకత్తా అయిల్ మిల్లు సమ్మెలో సుమారు 2000 మంది స్త్రీలు పాల్గొనిరి. వారికట్టుబాట్లను, ధైర్యమునకు అభినందించుచూ, సమ్మెకట్ల యీ సభవారు తమ సానుభూతిని ప్రకటించుచున్నారు.

(8) స్త్రీలకు ఆస్తిపాస్తులందు వారసత్వపుహక్కుల నొసంగుచూ చట్టములువెంటనే చేయవలసినదిగా కాంగ్రెసు ప్రభుత్వములను ఈసంఘమువారు హెచ్చరించుచున్నారు.

(9) ఆర్థికలోపముచే ప్రత్యేక పత్రికస్థాపించలేకపోవుచున్నప్పటికి, సమానస్వాతంత్ర్యము పూర్ణముగా నంగీకరించుచూ అవుసరమైన అన్నిసంగతులు వెనువెంటనే ప్రకటించుచూ ప్రత్యేకపత్రిక లేనిలోపము తీర్చుచున్నందుకు నవశక్తి-ప్రజాబంధు సంపాదకులను యీ సంఘమువారు అభినందించూ ఈపత్రికల అభివృద్ధికి పూర్ణముగా తోడ్పడ గలందులకు సోదరసోదరీలను హెచ్చరించుచున్నారు.

(10) మార్చినెలలో జిల్లామహిళాసంఘ కార్యనిర్వాహక ఎన్నికలు జరుపవలసి యుండుటచే యీలోగా అన్ని తాలూకాలలోను ప్రచారమొనర్చి ప్రాథమిక సంఘములు యేర్పాటుచేయుటకు యీసంఘమువారు నిర్ణయించుచున్నారు.

(11) జిల్లాలోని యువతీయువకు లందరూ ఈపన్యానికి చేయూత నొసంగవలసినదిగా యీసంఘమువారు కోరుచూ, విరివిగా విరాళముల నొసంగవలెనని జిల్లా ప్రజలందరినీ మనవిచేయుచున్నారు.

(12) ప్రతిగ్రామ మహిళాసంఘము విధిగా నవశక్తి యింకా స్త్రీల కుపయోగించు పత్రికలు మొదలగునవి తెప్పించి స్త్రీలందరూ ఒకచో సమావేశమై తప్పని సరిగా చదువవలెనని సభవారు గ్రామ మహిళా సంఘములను హెచ్చరించడమైనది.

మహిళాసంఘ ప్రచారము

జనవరి 25 వ తేదీనుండి 29 వ తేదీవరకు జిల్లా సంఘాధ్యక్షురాలయిన వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, చెరుకూరి సౌభాగ్యమ్మ కాదెళ్ళ భాగ్యమ్మ, గారలు దివితాలూకాలోని భట్లపెనుమర్రు, పెదపవగల్లు, నరసంపాలెం, మొవ్వ, మొవ్వపాలెం, పెదముత్తేవి, చినముత్తేవి, మొదలగు గ్రామములలో సభలుచేసి ప్రాథమిక మహిళాసంఘములు యేర్పాటుచేసిరి. సభ్యురాండ్రుగూడా విరివిగాను వుత్సాహముగాను చేరిరి.

పైగ్రామములలో సభ్యురాండ్ర సమావేశములు జరిపి యీక్రింద నివరించిన రీతిగా అధ్యక్ష- కార్యదర్శుల నేర్పరచిరి.

భట్లపెనుమర్రు:-	అధ్య:- కామినేని అన్నపూర్ణమ్మ
	కార్య:- గుళ్ళపల్లి నాగరత్నమ్మ
నరసంపాలెం:-	అధ్య:- కొల్లి నాగరత్నమ్మ
	కార్య:- కొల్లి రంగమ్మ
మొవ్వ:-	అధ్య:- మండవ నాగరత్నమ్మ
	కార్య:- తాతినేని శకుంతలాదేవి
మొవ్వపాలెం:-	అధ్య:- చలమలశెట్టి లక్ష్మమ్మ
	కార్య:- మామిడి వెంకటసుబ్బమ్మ
పెదముత్తేవి:-	అధ్య:- వల్లభనేని రంగాదేవి
	కార్య:-కాకర్ల వెంకటసుబ్బులు
చినముత్తేవి:-	అధ్య:- పోలవరపు రాఘవమ్మ
	కార్య:- పోలవరపు రాజరత్నమ్మ

మహిళామణులకు వినతి

ఈమధ్య పాఠశాల్లలో కొంతమంది సోదరీమణులు సమావేశమై స్త్రీల ఆర్థిక రాజకీయ సాంఘిక నైతిక, శారీర కాభివృద్ధికొఱకు పాటుబడుట అను ఆదర్శముపై రాష్ట్ర మహిళాసంఘము నొకదానిని స్థాపించి నెల్లూరులో పనిచేయమని సన్నిహితాయకులు నావద్దకు పంపిరి. కాని అప్పుడు నాకు కొన్ని స్వంత యిబ్బందు లుండుటచేతను ఎవరితో పరిచయము లేకయుండను, పనిచేయనైతిని. కాని యిప్పుడు ఒకసోదరి నాతో కలసి పని చేయుటకు సహాయపడినందున నిప్పుడు పనిచేయదలచితిని. కాని ప్రస్తుతస్థితిలో స్త్రీలు చాల వెనుకబడియున్నారు. (అనగా విద్యలోను, ప్రపంచానుభవములోను) సంఘమంటే యేమిటో సంఘములో యెందుకు చేరవలయునో తెలియనిస్థితిలో నున్నారు. వారు అంతసులభముగా సంఘములో చేరరను భయ మెక్కువ పీడించుచున్నది. ఒకవేళ యెవరైనను చేరదలచినను వాళ్ళ కెన్నిగనో అడ్డంకులు కలుగుచుండును. ఇట్టిస్థితిలో యీపనికి పూనుటకు అధైర్యము కల్గుచున్నది. కాని స్త్రీల కష్టములు చూచినను దేశములోని యితర పీడితవర్గముల్లు తమ కష్టములు పోగొట్టుకొనుటకు చేయుప్రయత్నములు చూచినప్పుడును, స్త్రీలపై ప్రేమ, స్త్రీల కష్టములు అనుభవించినదాన నగుటచే ఊరకుండుట కిష్టపడుట లేదు. అదిగాక యెన్ని యిబ్బందు లున్నను, ప్రపంచజ్ఞానము తెలిసిన వారును ప్రస్తుతపరిస్థితు లర్థము చేసికొన్నవారును, స్త్రీల సంఘావశ్యకత నెఱింగినవారును, ఉదారభావయులును, స్త్రీల యభివృద్ధిని కోరువారు నగు సోదరులు ప్రస్తుతసమాజమున బాధ లేకపోలేదనియు, వారు మాయుద్యమమునకు మనస్ఫూర్తిగ తోడ్పడెదరనియు, మరియు కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ, కాంగ్రెసు, యువజన విద్యార్థి సంఘములవారును మాకు సంపూర్ణముగ సహాయపడుదు రను ధైర్యముతోను నమ్మకముతోను, ఆశతోను నేనీపనికి పూనుకొంటిని. అందరును సహాయపడెదరని ప్రార్థించుచున్నాను. సోదరీమణులు ఉత్సాహముతో సంఘసభ్యులుగా చేరి, నారికష్టములు పోగొట్టుకొనుటకై తీవ్రకృషి చేయుదురని నమ్ముచున్నాను.

పువ్వులపల్లి గోవిందమ్మ.

జ్యోతిష గ్రంథములు

జైమిని సూత్రములు రు 1: జాతక రాజీయము రు 1 వాంఛానాదీయము అ 8. గౌతమ సంహిత అ8.

ఈ నాలుగు గ్రంథములు తాళపత్రములనుంచి యెత్తివ్రాసి తెనుగుతాత్పర్యసహితముగా అచ్చొత్తించి యున్నాము. వలయువారికి వి. పి. గా పంపుదుము. నాలుగు పుస్తకములు ఒకేసారి తెప్పించుకొనువారికి రు 2-8-0 లు మాత్రమే పోస్టుఖర్చులు వేరు.

జాతకము.

జనన సం॥ జనన కాల ఘడియగాని, ఉత్తరములు వ్రాయుకాలము సమయముగాని, రెండుఅరచేతిముద్రలుగాని పంపినచో జాతకుని రూపలక్షణములు, ధనము, విద్య, కళత్రము, ఉద్యోగము మొదలగు 25 విషయములు వ్రాయుటకు రు 2-[illegible]-0; 1 సం॥ ఫలం రు 1-4-0. 5 ప్రశ్నలకు జవాబు వ్రాయుటకు 1-4-0

దైవజ్ఞ, కొంపెల్ల నరశింహశాస్త్రి,
శాస్త్రి జ్యోతిషాలయం, తుని తూర్పుగోదావరిజిల్లా.

తాత్కాలికముగా దివితాలూకా పర్యటనమును నిలుపుదల చేయడమైనది.

ఇట్లు
కాట్రగడ్డ బసవపూర్ణమ్మ
కార్యదర్శిని
తూ॥ కృష్ణాజిల్లా మహి[illegible]

కీర్తిశేషులైన కామ్రేడ్ పందిరి కామేశ్వరరావు

తూర్పుగోదావరి జిల్లా సోషలిష్టుపార్టీ సభ్యులలో ఒకరగు కామ్రేడ్ కామేశ్వరరావు గారు యీ జనవరి 25వ తేదీని అకాలమరణము పొందిరి. సోషలిష్టుపార్టీ స్థాపించినప్పటినుండియు వీరును, వీరి తల్లి ప్రేమరాంబ గారును, భార్య జగదాంబగారునూ పార్టీలో సభ్యులుగా నుండి అనేకవిధములుగా తోడ్పడుచుండిరి. నిరంతరమూ కూలీలయొక్క, పీడితప్రజా సామాన్యము యొక్క బాధలకై సానుభూతి చూపుచు, సహాయము చేయుటయే వీరి కుటుంబమునకు నిత్య చర్య. వారి మరణమువల్ల మన పార్టీ ఒక సానుభూతిపరుని, పీడిత ప్రజాసామాన్య మొక సోదరుని గోల్పోయింది. వారి కుటుంబమునకు కలిగిన యీ ఆపదకు మా సంతాపమును వెలిబుచ్చుతూ, వారి తల్లిగారికీ, భార్యా పుత్రికలకీ సానుభూతి చూపుటగన్న యితర మేమి చేయగలము.

వీరికి మామగారైన డాక్టరు యం.వి వీరయ్యగారు కూడ మన జిల్లాలో కాంగ్రెసు వర్కర్లలో, సో॥ పార్టీ లోని యెక్జిక్యూటివ్ సభ్యులలో నొకరై, నిత్యమునూ పార్టీ యొక్క కార్యక్రమమునకు పాల్గొంటూ, జిల్లా యువజనసంఘ ప్రెసిడెంటుగానూ, యితరవిధములగాను ముఖ్యులై వున్నారు. వారికి యెన్నికష్టములు కలిగినను వాటిని లెక్కించక పార్టీ సేవయే ప్రధానముగా చేసికొన్నవారు. వారికి యిట్టి సమయంలో కలిగిన యీ ఆపదకు కామ్రేడ్ వీరయ్యగారికి మన పార్టీయొక్క గాఢ సానుభూతి చూపుట విధి.

ముంగండ, 31—1—38 } మహీధర జగన్మోహనరావు

ఫిబ్రవరి నెలాఖరువరకు రైతుసంఘాలలో సభ్యులుగా జేరండి.

రైతుసంఘ సభ్యులను జేర్చుటకు గడువు ది 31-1-38 నుండి 28-2-38 వరకు అఖిలభారత రైతుసంఘ ప్రధాన కార్యదర్శి యగు స్వామి సహజానంద సరస్వతిచే పొడిగించబడినది గాన ఫిబ్రవరి నెలాఖరు వరకు సభ్యులను జేర్పించవలసినదిగా కోరుచున్నాను. రాష్ట్ర రైతుసంఘ ఆఫీసునకు జిల్లాలనుండి సభ్యుల సంఖ్య జేరవలసిన ఆఖరు తేదీ ది 4-3-38 గాన జేర్చిన సభ్యుల లిష్టును ఎప్పటికప్పుడు జిల్లా రైతుసంఘమునకు పంపి వేయవలసినదిగా కోరుచున్నాను.

చలసాని వాసుదేవరావు
బెజవాడ.

చినకళ్లేపల్లి

ది 30-1-38 వ తేదీ సాయంత్రము 8 గంటలకు దివి తాలూకాలో కార్మిక, కర్షక, యువజన, కాంగ్రెసు సోషలిస్టు, విద్యార్థి సంఘములలో పనిచేయుచున్న సోదరులందరును కామ్రేడ్ చ॥ వాసుదేవరావుగారి అధ్యక్షత క్రింద సమావేశమైరి.

ఈ సమావేశము దివి తాలూకాలోని యువకులకు నూతన భావాలను వెదజల్లినది. సోదరులందరిని ఒక సక్రమ నిర్మాణ కార్యక్రమమునకు తీసికొనివచ్చినది. కార్యక్రమమును నిర్మించుటలో తీవ్ర చర్చలు జరిగెను.

ఈ నిర్మాణ కార్యక్రమ ముఖ్యోద్దేశ మేమనగా స్వాతంత్ర్యోద్యమమును నడుపుటకు సిద్ధాంత రీత్యా పల్లెలలో రోజు, రోజు కల్గు కష్టములలో పాల్గొని రాజకీయ, ఆర్థికాభివృద్ధికి పాటుబడుచు, బ్రిటిషు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమును తీవ్రముగా సాగించుటకు కాంగ్రెసుతో ప్రజలను ఏకోన్ముఖులను చేయవలయును. ఏ యే సంఘములలో, ఎట్లు పనిచేసి పల్లెలను స్వాతంత్ర్య పోరాటములో ఎట్లు ఏకోన్ముఖులుగా చేయగలమను విషయము బాగుగా చర్చించి ఒక సక్రమ నిర్మాణ కార్యక్రమమును ఏర్పర్చడమైనది. సోదరులందరును ఆ యా ఫిర్కాలవారు ఆ కార్యక్రమమును నెరవేర్చుటకు తీవ్ర కృషి చేయవలయును.

ఇట్లు,
కోనేరు రాజగోపాలరావు
కృ. జి. యు. సం. కా. సభ్యుడు
ఆర్గనైజరు.

నెల్లూరు కాం. సోషలిష్టు పార్టీ.

ది 29-1-38 వ తేదీన సాయంత్రం గం॥ 8 లకు పార్టీ కార్యాలయమున సమావేశమై యీ క్రింది తీర్మానములు గావించబడెను.

నెల్లూరు రాజా గారి శాఖాశాలల అధికారులును సి.వి.యస్.ఆర్. హైస్కూలు అధికారులును, యస్. యస్. యల్. సి. విద్యార్థులను కొందరిని పరీక్షలకు పంపక నిలిపియుంచుట అక్రమమును అన్యాయమును గాన అధికారుల చర్యలను యీ సభవారు ఖండించుచూ విద్యార్థులు సాగించుచున్న సమ్మెయెడల సానుభూతిని చూపుచూ విద్యార్థులు కోరిన కనీసపు కోర్కెలను వెంటనే యివ్వవలసినదిగా విద్యాశాఖా మంత్రిగారిని కోరుచూ రాష్ట్రమంతటనూ "డిటెన్షన్" పద్ధతిని తీసివేయవలసినదిగా తీర్మానించుచున్నారు.

బి. శంకరయ్య
కార్యదర్శి.

Regd. No. M 3824. నవశక్తి 9—2—38

Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press.)

★ కార్మికలోకం ★

★ ధవళేశ్వరం ★ తెనాలి
★ గుంటూరు ★ దావులూరు
★ ఖాజీపాలెం ★ భీమవరం

ధవిళేశ్వరం కార్మికుల సమావేశము

30వ తేదీ సాయంకాలం 5 గంటలకు కర్మాగారం పనివారి సాధారణ సమావేశము కార్మికులలో నొకరగు కామ్రేడ్, టి. శ్రీనివాసరావుగారి అధ్యక్షత క్రింద సమావేశమయ్యెను. యూనియన్ కార్యదర్శి ఆ మాసములో యూనియన్ జరిగించిన కార్యక్రమము చెప్పెను. కామ్రేడ్ వి. వీరరాజుగారు, సత్యనారాయణాచార్యగారు ప్రస్తుతం కార్మికులయొక్క కష్టములు గురించి మాట్లాడిరి.

తెనాలి ఫ్యాక్టరీ పనివారల బహిరంగ సభ

తెనాలి శాంతి రైసుమిల్లులో కొద్దిరోజులక్రిందట రాయింజిన్ చక్రమును తిప్పుచుండగా సంభవించిన ప్రమాదమువల్ల గాయములు తగిలి డాక్టరు చంద్రమౌళి సత్యనారాయణగారివద్ద చికిత్స పొందుతూ మిల్లు యజమానుల నిర్దాక్షిణ్యాలకు, నిర్లక్ష్యానికి, లోభిత్వానికి గురియై రోజు రోజుకు యెక్కువగుచున్న అనారోగ్య స్థితితోటి కృశించి దిక్కు మొక్కు లేకుండా క్రుంగిపోతున్న తోట లక్ష్మయ్య అనే పనివానియొక్క స్థితిగతులను పనివారల కండరకు యెరుకపర్చుటకై పనివారలు నివసించు ప్రదేశంలో 30వ తేదీన బహిరంగసభ ఒకటి ఆరవేటి రామయ్య గారి అధ్యక్షతకింద యేర్పాటు చేయబడెను అన్ని ఫ్యాక్టరీలలోని ఆడ కూలీలు, యితర కూలీలు అధికసంఖ్యాకులుగా హాజరైరి.

మొట్టమొదట ఆరవేటి రామయ్యగారు కూలిపాటలను పాడినతరువాత పోలేపెద్ది నరసింహమూర్తి గారు ఉపన్యసిస్తూ, తోట లక్ష్మయ్య ఆరోగ్యవిషయంలో యజమానులు తగినంత లక్ష్యం తీసుకోటంలేదని, అతనికివ్వవలసిన ఆహారవిషయంలో కూడా పూర్తిగా అశ్రద్ధ వహిస్తున్నారని, యిప్పరేపటి ఫలితంగా గుండె యొక్క కుడి యెడమ వైపుల యెముకలు అయిదును, ముడ్డిపూసలలో ఒక ముఖ్యమైన యెముకయును విరిగిపోయినవని తెలిసినదని చెప్పెను మామూలుగా యజమానులనుంచి పనివారలకు జరిగే అన్యాయాలను గురించి విపులంగా చెప్పిరి ఫ్యాక్టరీ చట్టములో పనివారలకు యేర్పరచబడిన కొన్ని వసతులను గురించి కూడ విశదీకరించిరి.

పి. కృష్ణమూర్తిగారు పనివారల సంఘావశ్యకతను, హక్కుల సంపాదనకు తీవ్ర ఆందోళన అవసరాన్ని గురించి మాట్లాడిరి.

యం. యం. ఆచార్య.

కార్యదర్శి

కాంగ్రెస్ సోషలిష్టు పార్టీ

గుంటూరు

31-1-38 సోమవారం సాయంత్రం 5-30 గంటలకు గుంటూరు సిటీ మ్యునిసిపల్ స్కావెంజర్సు 200 మంది, శ్రీయుత ప్రభల కృష్ణమూర్తి, బి. యస్. సి. బి. యల్. అధ్యక్షత క్రింద సభ జరిపిరి.

పి. రామసుబ్బారావు, జి. మల్లయ్య, బి. రామస్వామి, స్కావెంజర్సు యొక్క సంఘావశ్యకతను గురించి మాట్లాడిరి.

ఈ క్రిందివారిని కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

(1) అధ్యక్షుడు=ప్రభల కృష్ణమూర్తి బి. యస్. సి. బి. యల్.
(2) ఉపాధ్యక్షుడు=బండి బాపనయ్య.
(3) కార్యదర్శి=చెన్నా కనకయ్య.
(4) సహాయ కార్యదర్శి=బజంత్రి నాగయ్య.
(5) కోశాధికారి—బి. యల్. నరసింహం

కార్య నిర్వాహక వర్గ సభ్యులు

(1) అద్దేపల్లి వెంకయ్య
(2) అవిపూడి లక్ష్మయ్య
(3) నాగమునులు చెంచయ్య
(4) ఈ. సెం చలమయ్య
(5) ఆదిపూడి నరసింహం
(6) అవిపూడి మాణిక్యం
(7) చేరికెట్టి సునయ్య
(8) అర్జి కోటయ్య
(9) బజంత్రి వెంకయ్య
(10) నీలాపు పెదనాగయ్య

దావులూరు

ఆ 1938 సం. 29 జనవరి తారీఖున తెనాలితాలూకా దావులూరు గ్రామములో కాబోతు రామస్వామిగారి అధ్యక్షత క్రింద కూలీసంఘమువారు సమావేశమై, కామ్రేడ్ చింతల సూర్యనారాయణ కూలిరైతుసంఘ ఆవశ్యకతలను గురించి మాట్లాడుచు వీరులపాడు గ్రామములోని ధనికరైతులు చేయు దురంతములను గురించి విపులముగా మాట్లాడిరి.

యీ దిగువ తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించబడినది.

(1) వీరులపాడు వ్యవసాయ కూలి సంఘాధ్యక్షుడును ఆంధ్రరాష్ట్ర సోషలిష్టు పార్టీ సంయుక్త కార్యదర్శియగు కామ్రేడ్ జొన్నగడ్డ రామలింగయ్యను, వారి అనుచరులను వీరులపాడు గ్రామములోని ధనిక రైతులు కొట్టినందుకు వారి చర్యను యీ సభవారు తీవ్రముగా ఖండించుచూ అక్రమము చేసినందుకు వారిపై తగు చర్య తీసుకొనవలయునని కాంగ్రెసు ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

భీమవరం తాలూకా కూలీలకు. హెచ్చరిక.

కూలీ సోదరులారా లెండు!

సోదరా! మేల్కొనుము. మన కూలీలలో సంఘాలు లేకపోవుటచే అనేక చిక్కులకు లోనైయున్నాము. అధికారులు తమ ఇష్టమువచ్చినట్లు కూలీలను ఉపయోగించుకొనుట, గర్భిణీస్త్రీలని కనికరము కూడ లేకుండ పనిచేయించుట యజమానులు కఠిన హృదయులగుటయు చాల విచారకరము. మనలను క్రిందనెట్టేస్తున్నారు. లేవండి. సంఘాలుగాఏర్పడాలి. ప్రతి విషయంలోను మన తాలూకా వెనుకంజ వేస్తాన్నాము. ఫిబ్రవరిలో ఒకకమిటీ అనగా కూలీసంఘాలు స్థాపించే నిమిత్తమై బయలుదేరుతున్నాము. ప్రతి కూలియీ సంఘములో చేరాలి. కూలీ సంఘ మున్ననాడే స్వతంత్ర పోరాటానికి ముందడుగు పడుతుంది. లేవండి సంఘాలుగా ఏర్పడండి. స్వతంత్ర భారత్ కి జై!

ఇట్లు

భూపతిరాజు వెంకటరామరాజు.

అధ్యక్షుడు, కూలి సంఘం.

వ్యవసాయ కూలీల సమావేశం

భావట్ల తాలూకా ఖాజీపాలెంలో 23వ తేదీన సాయంత్రం గం|| 4 లకు వ్యవసాయ కూలీల సభ శ్రీయుత తాతిరెడ్డిగారి యధ్యక్షతను జరిగెను. చుట్టుపక్కల పది గ్రామములనుంచి కూలీలు విచ్చేసిరి. కెండ్యాల లోకనాథంగారు కూలిపాట పాడి వ్యవసాయ కూలీల కష్టాలను గురించియు కార్మిక కర్షకోద్యమాలను గురించియు వ్యవసాయ కూలీల సంఘాల యావశ్యకతను గురించియు వుపన్యసించిరి. తరువాత మంతెన సూరపరాజుగారు భూస్వాములు వ్యవసాయ కూలీలను పెట్టు కష్టాలను గురించియు వారి దురవస్థలను గురించియు జాలిగొలుపునట్లు వుపన్యసించిరి. తరువాత నీలా యోసాబు యం. సోమసుందరం వారి అంజిరెడ్డి, వేముల జాన్ మొదలైనవారు వుపన్యసించిన పిమ్మట ఈ దిగువ తీర్మానాలు ఆమోదించబడెను.

(1) రోజుకు గం|| 8 లు మాత్రమే పని చేయవలయును.

(2) పురుషునకు 4 మానికలును, స్త్రీకి 3 మానికలును ఇచ్చిననే పనికి పోవలయును.

నాటులకు కల్పుకు, కోతలకు పైకూలికి పోవలయును.

(3) పూడ్పులకు 5 మానికలకు పోవలయును.

(4) వ్యవసాయపు కూలీ సంఘాలు ప్రతి గ్రామములోను యేర్పాటు చేయవలయును.

(5) నాము పద్ధతి గద్దు కావలయును. ఖరా మానికతోనే కొలువవలయును.

(6) ఋణ పరిష్కారపు బిల్లును వ్యవసాయ కూలీలకు వర్తింపచేయనందుకు ప్రభుత్వమువారి చర్యకు అసమ్మతిని తెలియజేయుచూ వెంటనే ఋణ పరిష్కార చట్టము వ్యవసాయ కూలీలకు కూడా నేర్పరచవలయునని ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

నిజాంపట్నం గల్లూరు, గనపవరం, పాగలి గ్రామాదులకు మధ్య నల్లమడ ప్రాంతమున సాగుబడికి వీలగు భూమి షుమారు రెండు వేల యకరములు కలదు గాన సదరు భూమిని బీదలకు ఇప్పించవలయునని ప్రభుత్వము వారిని ఈ సభవారు కోరుచున్నారు. తరువాత సభ ముగిసెను.

29-1-1938 ఖాజీపాలెం (స్వకీయ విలేఖరి.)

END OF VOLUME